teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 04 | సంచిక : 109 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | శనివారం | 27 సెప్టెంబర్ 2025 | పేజీలు : 08 | వెల ₹5

Published rom Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar, Nizamabad, Adilabad.


## ఇంటర్ విద్యార్థులకు ఒకరోజు ముందే దసరా సెలవులు



02

# మహిళల భద్రతే లక్ష్యం

## తెలంగాణ మహిళా భద్రత విభాగం సంచలన నిర్ణయం

- బస్సులు, మెట్రో, ఆటోల్లో వేధింపులపై తక్షణ చర్యలు
- అందుబాటులోకి '100/112' టోల్ ఫ్రీ నంబర్
- బస్సు కండక్టర్లు, ఆటో డ్రైవర్లకు సమాచారం ఇచ్చే అవకాశం
- సమాచారం అందిన వెంటనే రంగంలోకి పెట్రోలింగ్, షీ టీమ్స్
- స్త్రీలు, బాలికలకు సురక్షిత వాతావరణం కల్పనే లక్ష్యం



మహిళల భద్రతకు తెలంగాణ మహిళా భద్రత విభాగం సంచలన నిర్ణయం తీసుకుంది. వేధింపులకు గురైన వెంటనే చర్యలు తీసుకునేందుకు సిద్ధమైంది. బస్సులు, మెట్రోలు, ఆటోల్లో మహిళలు ప్రయాణిస్తున్నప్పుడు అసభ్యంగా తాకడం, ప్రవర్తించడం లాంటి ఆకతాయి పనులు చేస్తే వెంటనే పోలీసులకు సమాచారం తెలిపేలా టోల్ ఫ్రీ నెంబర్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్ పరిధిలో ప్రయాణం చేసే స్త్రీలు, బాలికలకు సురక్షిత వాతావరణాన్నికల్పించే లక్ష్యంతో 100/112 నెంబర్‌ను ఏర్పాటు చేశారు. ఈ నెంబర్‌కు సమాచారం ఇవ్వడంతో అక్కడే ఉన్న బస్ కండక్టర్, ఆటో డ్రైవర్‌కు తెలియజేయవచ్చని స్పష్టం చేసింది. ఇక ఫిర్యాదు అందిన వెంటనే పోలీస్ పెట్రోలింగ్ వాహనాలు వెంటనే చేరుకుంటాయని, అనంతరం షీ టీమ్స్ దర్యాప్తు చేస్తాయని తెలంగాణ పోలీస్ మహిళా భద్రత విభాగం వెల్లడించింది.

– హైదరాబాద్, సెప్టెంబర్ 26 (తీన్మార్ న్యూస్)






# స్వదేశీ 4జీ శకానికి నాంది

- నేటి నుంచి బీఎస్ఎన్ఎల్ సేవలు దేశవ్యాప్తం
- కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియా వెల్లడి
- ప్రారంభం కానున్న 97,500 కంటే ఎక్కువ 4జీ టవర్లు
- 30 వేల గ్రామాలకు టెలికాం సేవలు

న్యూ ఢిల్లీ, సెప్టెంబర్ 26 (తీన్మార్ న్యూస్): ప్రభుత్వ రంగ టెలికాం సంస్థ బీఎస్ఎన్ఎల్ నేటి నుంచి స్వదేశీ 4జీ నెట్‌వర్క్ సేవలను దేశవ్యాప్తంగా అందుబాటులోకి తీసుకురానుంది. ఈ మేరకు కేంద్ర కమ్యూనికేషన్ల శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా శుక్రవారం వెల్లడించారు. స్వదేశీ 4జీ క్లౌడ్

మిగతా 2 లో




02

## హెచ్-1బీ వీసా ఫీజు పెంపు గందరగోళం

ప్రజాభవన్‌లో ప్రత్యేక ఇంటరాక్షన్ సెషన్

ఫీజు పెంపు, రూమర్స్, కోర్టు తీర్పులపై నిపుణుల చర్చ




## తెలంగాణ జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల గడువు పొడిగింపు

డిసెంబర్ 31 వరకు అవకాశం

.. వివరాలు 2లో

## స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధమైన తెలంగాణ సర్కార్

ఎన్నికల నిర్వహణకు కసరత్తు దాదాపు పూర్తి

ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించనున్న రాష్ట్ర ఎన్నికల సంఘం

02





## ప్రజలపై పన్నుల భారం

- ఆదాయం పెంచుకునేందుకు అడ్డదారుల్లో రేవంత్ సర్కార్
- మాజీ మంత్రి హరీశ్‌రావు ఆరోపనలు

హైదరాబాద్, సెప్టెంబర్ 26 (తీన్మార్ న్యూస్): ఆదాయం పెంచుకునేందుకు అడ్డదారులు వెతుక్కుంటున్న రేవంత్ సర్కార్ ప్రజలపై పన్నుల భారం మోపుతోందని మాజీ మంత్రి హరీశ్‌రావు ఆరోపించారు. ఈ మేరకు ఆయన శుక్రవారం ఎక్స్ వేదికగా తెలంగాణ సీఎంపై తీవ్ర విమర్శలు చేశారు. 6 గ్యారంటీలు 420 హామీల ఊసు లేదు కానీ మద్యం ఆదాయం రెట్టింపు చేసుకునే దిశగా కొత్త పాలసీ తెచ్చారని, కేసీఆర్ తెచ్చిన పథకాలకు కోతలు, ప్రజలకు పన్నుల వాతలు తప్ప 22 నెలల

మిగతా 2 లో





## ఫార్ములా ఈ రేస్ కేసులో ఏ తప్పూ చేయలేదు

మాజీ మంత్రి కేటీఆర్ కీలక వ్యాఖ్యలు

హైదరాబాద్, సెప్టెంబర్ 26 (తీన్మార్ న్యూస్): బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం

మిగతా 2 లో



## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కోసం అభ్యర్థిని ప్రకటించిన బీఆర్ఎస్

మాగంటి సునీత పేరును ఖరారు చేసిన కెసిఆర్

.. వివరాలు 2లో

## రాష్ట్ర పోలీస్ శాఖలో కీలక మార్పులు

- తెలంగాణ డీజీపీగా శివధర్ రెడ్డి
- ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ



02




02

## అక్టోబర్ లోనే కొత్త డీసీసీ అధ్యక్షుల నియామకం

టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ప్రకటన

## గిన్నిస్ రికార్డ్స్‌లో బతుకమ్మ పండుగ నమోదుకు యత్నం

రాష్ట్ర ప్రజలకు మంత్రి సీతక్క బతుకమ్మ శుభాకాంక్షలు



హైదరాబాద్, సెప్టెంబర్ 26 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ప్రజలకు, మహిళలకు మంత్రి సీతక్క బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేశారు. శుక్రవారం గాంధీభవన్‌లో మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావు అధ్యక్షతన మహిళా కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం

మిగతా 2 లో



## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై కీలక వ్యాఖ్యలు

రాష్ట్ర బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

.. వివరాలు 2లో

# హెచ్-1బీ వీసా ఫీజు పెంపు గందరగోళం




హైదరాబాద్, సెప్టెంబర్ 26 (తీన్మార్ న్యూస్): అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం హెచ్-1 బీ వీసా ఫీజులను 100,000 డాలర్లకు పెంచుతూ తీసుకున్న నిర్ణయంతో యువతలో గందరగోళం నెలకొంది. ఈ నేపథ్యంలోనే గందరగోళాన్ని నివృత్తి చేసేందుకు హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో ప్రభుత్వం ఆధ్వర్యంలో %ఎ1దీ% వీసాపై ఇంటరాక్షన్ సెషన్ నిర్వహించనున్నారు. ఈ %ఎ1దీ% వీసా ఇంటరాక్షన్ సెషన్ ఈరోజు సాయంత్రం 5 గంటలకు పంజాగుట్టలోని ప్రజాభవన్‌లో నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో %ఎ1దీ% వీసా ఫీజు పెంపు, తాజా రూమర్స్, అమెరికా కోర్ట్ ఆర్డర్స్ వంటి అంశాలపై నిపుణులు చర్చించనున్నారు. అమెరికా సెనేటర్లతో జరిగిన సంభాషణల వివరాలు కూడా ఇందులో భాగంగా తెలియజేయనున్నారు.

డాక్టర్ చిన్నా రెడ్డి (వైస్ చైర్మన్, రాష్ట్ర ప్రణాళికా సంఘం %ఆ% ప్రజావాణి ఇన్‌ఛార్జ్), దివ్య దేవరాజన్ ఐఏఎస్ (స్టేట్ నోడల్ ఆఫీసర్ ప్రజావాణి), అలాగే అమెరికా నుంచి ప్రసిద్ధ ఇమ్మిగ్రేషన్ లాయర్లు జోష్ డాల్రింపుల్, సంతోష్ సోమిరెడ్డి, జానెతా పాల్గొననున్నారు. అదేవిధంగా నాగిరెడ్డి (కమిషనర్, వర్జీనియా స్టేట్ సెన్సస్) కూడా ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరవుతారు. ఈ కార్యక్రమాన్ని సీఎం ప్రవాసి ప్రజావాణి స్టేట్ కోఆర్డినేటర్ బొజ్జా అమరేందర్ రెడ్డి సమన్వయం చేస్తున్నారు. అలాగే వీసీ చైర్మన్ భీమ్ రెడ్డి, ఎన్ఆర్ఐ అడ్వైజరీ కమిటీ, ఐఎఫ్ఎస్ చైర్మన్ వినోద్ కుమార్ ఈ కార్యక్రమానికి ఆతిథ్యమివ్వనున్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధమైన తెలంగాణ సర్కార్

హైదరాబాద్, సెప్టెంబర్ 26 (తీన్మార్ న్యూస్): స్థానిక సంస్థల ఎన్నికలకు తెలంగాణ ప్రభుత్వం సర్వం సిద్ధమైంది. ఈరోజు ఉదయం 11 గంటలకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో పాటు డీజీపీ, జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో రాష్ట్ర ఎన్నికల సంఘం సమావేశం నిర్వహించనుంది. అదే రోజున సాయంత్రానికి స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదల చేయనున్నట్లు తెలుస్తోంది. కాగా, మరోవైపు రాష్ట్రంలో స్థానిక ఎన్నికల నిర్వహణకు అవసరమైన కసరత్తు దాదాపు పూర్తయింది. పంచాయతీరాజ్ శాఖ క్షేత్రస్థాయిలో జిల్లా పరిషత్ ముఖ్య అధికారులు, జిల్లా పంచాయతీ అధికారులతో సంప్రదింపులు చేస్తోంది. ఎన్నికల విధుల్లో పాల్గొనే రిటర్నింగ్ అధికారుల నుంచి చెక్‌పోస్టుల వరకు అన్నింటినీ ఎంపీడీవోలు ఖరారు చేశారు. గురువారం రాత్రే పంచాయతీరాజ్ శాఖ ఉన్నతాధికారులకు పంపారు. ఇక క్షేత్రస్థాయిలో అధికారులు, సిబ్బంది ఎవరూ సెలవులు తీసుకోవద్దనే సూచన కూడా వెళ్లినట్టు సమాచారం.

## రాష్ట్ర పోలీస్ శాఖలో కీలక మార్పులు

హైదరాబాద్, సెప్టెంబర్ 26 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర పోలీస్ శాఖలో కీలక మార్పులు చేపట్టింది. ఈ నేపథ్యంలోనే తెలంగాణ డీజీపీగా శివధర్ రెడ్డినీ రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు శుక్రవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. 1994 బ్యాచ్ ips అధికారి గా ఉన్న శివధర్ రెడ్డి ప్రస్తుతం రాష్ట్ర ఇంటెలిజెన్స్ చీఫ్‌గా పనిచేస్తున్నారు. అక్టోబర్ 1 న తెలంగాణ డీజీపీగా శివధర్ రెడ్డి బాధ్యతలు చేపట్టనున్నారు. ప్రస్తుత డీజీపీ జితేందర్ ఈ నెలాఖరున పదవీ విరమణ చేయనుండడంతో ఆయన స్థానంలో శివధర్ రెడ్డిని ప్రభుత్వం నియమించింది.

## ఫార్ములా ఈ రేస్ కేసులో ఏ తప్పూ చేయలేదు

మొదటి పేజీ తరువాయి


తెలంగాణ భవన్‌లో ఆయన మాట్లాడారు. ఫార్ములా ఈ రేస్ కేసులో నేను ఏ తప్పూ చేయలేదని అన్నారు. అవసరమైతే లై డిటెక్టర్ పరీక్షకు సిద్ధమని కీలక ప్రకటన చేశారు. అరెస్ట్ చేయాలనుకుంటే చేసుకోండి అని సవాల్ చేశారు. లగ్జరీ కార్ల కేసులోనూ విచారణకు సిద్ధమని కేటీఆర్ ప్రకటించారు. తమ హయాంలో హైదరాబాద్ మెట్రోకు మంచి డిమాండ్ ఉండేదని, తాము దిగిపోయే నాటికి దేశంలోనే రెండో అతిపెద్ద వ్యవస్థగా ఉందని అన్నారు. అధికారంలోకి రాగానే రేవంత్‌రెడ్డి అనాలోచితంగా ఎయిర్‌పోర్టు మెట్రోను రద్దు చేశారు. ఆయన తలచుకుంటే ఇప్పటికే ఎయిర్‌పోర్టు మెట్రో పూర్తయ్యేది. భూసేకరణ ఇబ్బంది కూడా లేదు. ఎయిర్‌పోర్టు మెట్రో కొనసాగించాలని ఎల్ అండ్ టీ కోరింది. అందుకు రేవంత్‌రెడ్డి ఒప్పుకోలేదు. అప్పటి నుంచే సీఎం, ఎల్ అండ్ టీ మధ్య గొడవ మొదలైంది. రేవంత్ వైఖరి వల్లే ఆ సంస్థ వెళ్లిపోతోందని కేటీఆర్ హాట్ కామెంట్స్ చేశారు.

## గిన్నీస్ రికార్డ్స్‌లో బతుకమ్మ పండుగ నమోదుకు యత్నం

మొదటి పేజీ తరువాయి

జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న సీతక్క మాట్లాడుతూ మహిళా సోదరిమణులందరికీ బతుకమ్మ శుభాకాంక్షలు చెప్పారు. పూలతో చెరువులను ప్రకృతిని దేవుని మొక్కుకునే పండుగ బతుకమ్మ అని చెప్పారు. దేవుడికి పూలు ఇష్టం అదేవిధంగా మహిళలు కూడా పూలను చాలా ఇష్టపడతారు. మహిళలు ఎక్కడ గౌరవించబడతారో అక్కడ దేవతలు కొలువై ఉంటారు. అక్కడ గౌరవింపబడతారు అని సీతక్క అన్నారు. మన ఘనత ప్రపంచం మొత్తం తెలిసేలా, గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో నమోదు అయ్యేలా బతుకమ్మ పండుగను ప్రభుత్వం తరపున నిర్వహిస్తున్నామని అన్నారు. ఈనెల 29 సరూర్ నగర్ స్టేడియంలో నిర్వహించబోయే బతుకమ్మ వేడుకల్లో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. సమాజం రోజు రోజుకీ మారుతోంది. నాటి పరిస్థితులు నేడు లేవు. నేటి పరిస్థితులు భవిష్యత్తులో ఉండవు. కానీ మన పూర్వీకులు ఆస్తి ఆస్తిత్వం మన పండుగలు, మన సంప్రదాయాలు, మన జీవన విధానం. ఆస్తులు అంతస్తులతో గుర్తింపు ఉండదు. బతుకమ్మ, బోనాలు తెలంగాణ అస్తిత్వం. కొంతమంది తామే బతుకమ్మను తెలంగాణకు నేర్పిస్తున్నామని ప్రచారం చేసుకున్నారని కల్వకుంట్ల కవితను ఉద్దేశించి సీతక్క విమర్శలుచేశారు. బతుకమ్మ వెనక సైంటిఫిక్ రీసన్ ఉంది. ఎన్నో ఔషధ గుణాలున్న బతుకమ్మ పూలతో చెరువులు శుద్ధి అవుతాయి. తంగేడు, గునుగు, కట్ల పూలు యాంటీ బయోటిక్. పంటలిచ్చిన చెరువులను మొక్కుకోవడం బతుకమ్మ ఆచారం. తాగునీళ్లు కూడా గతంలో చెరువులు ఇచ్చేవి. చెరువులకు కృతజ్ఞతా భావం తెలపడమే బతుకమ్మ ముఖ్య ఉద్దేశం అని సీతక్క చెప్పుకొచ్చారు. అంతేకాదు ఆడబిడ్డలను తల్లిగారింటికి ఆహ్వానించుకునే పండుగ బతుకమ్మ అని అన్నారు.

## తెలంగాణ జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల గడువు పొడిగింపు




హైదరాబాద్, సెప్టెంబర్ 26 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల గడువును మరోసారి పొడిగిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. జర్నలిస్టుల సంక్షేమం, వృత్తిపరమైన గుర్తింపునకు భంగం కలగకుండా ఈ నిర్ణయం తీసుకున్నారు.

**ఉత్తర్వులు జారీ:**

ఈ మేరకు వచ్చే డిసెంబర్ 31వ తేదీ వరకు అక్రిడిటేషన్ కార్డుల గడువును పొడిగిస్తూ శుక్రవారం సాయంత్రం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

**సుదీర్ఘ పొడిగింపు సమాచారం:**

జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల గడువు పొడిగింపు ప్రక్రియ ఇప్పుడు కొత్తేమీ కాదు. గత కొద్దికాలంగా ఈ ప్రక్రియ కొనసాగుతోంది. గత 22 నెలలుగా అక్రిడిటేషన్ కార్డుల కాల పరిమితిని రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మూడు నెలలకు ఒకసారి పొడిగిస్తూ వస్తోంది. తాజా పొడిగింపుతో ఇది ఆరోసారి గడువును పొడిగించినట్లైంది.

సుదీర్ఘ కాలంగా జర్నలిస్టుల కార్డుల రెన్యువల్ ప్రక్రియ ఆగిపోవడం లేదా కొత్త నిబంధనలు ఖరారు కాకపోవడం వంటి కారణాల వల్ల ప్రభుత్వం ఈ తాత్కాలిక పొడిగింపు విధానాన్ని అనుసరిస్తోంది. దీంతో వేలాది మంది జర్నలిస్టులు తమ వృత్తిపరమైన గుర్తింపును నిరంతరాయంగా వినియోగించుకునేందుకు వీలు కలుగుతోంది.. కొత్త వారికి ఇది కోర్రి.

**జర్నలిస్టుల కోరిక:**

జర్నలిస్టుల సంఘాల నుండి కొత్త అక్రిడిటేషన్ల జారీ, అలాగే పాత కార్డుల రెన్యువల్ ప్రక్రియను త్వరగా ప్రారంభించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తులు అందుతున్నాయి. ప్రభుత్వం పూర్తిస్థాయిలో అక్రిడిటేషన్ ప్రక్రియను ఎప్పుడు ప్రారంభిస్తుందనే దానిపై జర్నలిస్టు వర్గాలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నాయి. ఈ తాజా పొడిగింపు నిర్ణయం రాష్ట్రంలోని ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియాలకు చెందిన జర్నలిస్టులందరికీ ఉపశమనం కలిగించే అంశంగా పరిగణించవచ్చు.

## ప్రజలపై పన్నుల భారం

మొదటి పేజీ తరువాయి



కాంగ్రెస్ పాలనలో ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు. ఇప్పటికే మద్యం ధరలను ఇష్టారీతిగా పెంచిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆదాయాన్ని మరింత పెంచుకునే విధంగా కొత్త పాలసీ తెచ్చిందని తెలిపారు. ఇప్పుడు మద్యం షాపుల దరఖాస్తు ఫీజును ఏకంగా రెండు లక్షల నుంచి మూడు లక్షల రూపాయలకు పెంచారన్నారు. ప్రజలపై ఆర్టీసీ బస్సు చార్జీల మోతలు, వాహనాలపై పన్నుల భారం మోపారు, ఆర్ఆర్ టాక్స్‌లు వేశారని తెలిపారు. ప్రజలకు సంక్షేమం పెంచుతామని ఎన్నికల్లో హామీ ఇచ్చి గద్దె నెక్కగానే గరీబోళ్ల సంపాదనను కొల్లగొట్టే పథకాలు రచిస్తున్నారని ఆరోపించారు. బెల్ట్ షాపులు ఎత్తివేస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ దాన్ని తుంగలో తొక్కి గ్రామ గ్రామాన మద్యం ఏరులై పారేలా చేసిందన్నారు. మద్యం అమ్మకాలు టార్గెట్ రీచ్ కాలేదని అధికారులకు మెమోలు ఇచ్చిన ఘనత రేవంత్ సర్కార్‌దన్నారు. పల్లె పల్లెకు మద్యం చేర్చడంపై ఉన్న శ్రద్ధ పల్లె పల్లెకు వైద్యాన్ని అందించడంపై లేదని విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో నాసిరకం మద్యం బ్రాండ్లను విచ్చలవిడిగా అనుమతించి మద్యం ఆదాయం పెంచుకోవాలనే స్థితికి కాంగ్రెస్ ప్రభుత్వం దిగజారిందన్నారు. వందలకొద్దీ కొత్త బ్రాండ్లు వస్తున్నాయి అంటున్నారు. అడ్డగోలుగా బ్రాండ్లను పెంచి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతారా? అని ప్రశ్నించారు. యూరియా ఇవ్వరు కానీ ఊరి ఊరికో మద్యం దుకాణం ఇస్తాం తీసుకోండి అంటోంది ఈ కాంగ్రెస్ ప్రభుత్వం. పబ్బులు, క్లబ్బుల గురించి గబ్బుగా మాట్లాడిన రేవంత్ రెడ్డి పబ్బులకు అనుమతి రద్దు చేయకపోగా కొత్త పబ్బులకు పర్మిషన్ ఇస్తూ కమీషన్లు దండుకుంటున్నారని ఆరోపించారు. రేవంత్ రెడ్డి నువ్వు ఓ యూ టర్న్ సీఎం. ఎన్నికల్లో చెప్పింది ఒకటి ఇప్పుడు చేస్తున్నది మరొకటి మైక్రోబ్రూవరీల మూరపు ఆలోచన మానుకో రేవంత్ అని హరీశ్‌రావు సూచించారు.

## ఇంటర్ విద్యార్థులకు ఒకరోజు ముందే దసరా సెలవులు



హైదరాబాద్, సెప్టెంబర్ 26 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ఇంటర్ విద్యార్థులకు ఇంటర్ బోర్డు శుభవార్త చెప్పింది. ముందుగా ప్రకటించిన షెడ్యూల్ కంటే ఒకరోజు ముందు నుంచే దసరా సెలవులను ప్రకటించింది. నేటి నుంచే రాష్ట్రంలో అన్ని జూనియర్ కాలేజీలకు దసరా సెలవులు ఇస్తున్నట్లు తెలిపింది. అక్టోబర్ 5 వరకూ ఇంటర్ విద్యార్థులకు దసరా హాలిడేస్ ఇస్తూ ప్రకటన విడుదల చేసింది. సెలవు రోజుల్లో ఏ కాలేజీ యాజమాన్యమైనా క్లాసులు నిర్వహిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కాలేజీలు దసరా సెలవుల షెడ్యూల్ ను పాటించాలని ఇంటర్ బోర్డు కీలక ఆదేశాలు జారీ చేసింది.

## స్వదేశీ 4జీ శకానికి నాంది

మొదటి పేజీ తరువాయి

ఆధారిత నెట్‌వర్క్‌తో పని చేస్తుందని, భవిష్యత్తులోనూ ఈ టెక్నాలజీ ద్వారా 5జీ సేవలకు సులభంగా అప్‌గ్రేడ్ అయ్యేందుకు వీలుంటుందని కేంద్ర మంత్రి వివరించారు. ప్రధాని నరేంద్ర మోడీ ఈ సేవలను అధికారికంగా ప్రారంభిస్తారు. దీంతో పాటు డిజిటల్ భారత్ నిధి కార్యక్రమంలో భాగంగా 100 శాతం 4జీ శాచురేషన్ ప్రాజెక్టును కూడా ప్రారంభిస్తారు. దీని వల్ల ఫిన్లాండ్, స్వీడన్, దక్షిణ కొరియా, చైనా తర్వాత ఈ నెట్‌వర్క్‌లో సొంత స్వదేశీ టెలికాం సాంకేతికత, పరికరాలను కలిగిన ఐదవ దేశంగా భారత్ నిలవనుంది. దేశవ్యాప్తంగా బీఎస్ఎన్ఎల్ 97,500 కంటే ఎక్కువ 4జీ మొబైల్ టవర్లను ప్రధాని మోడీ ప్రారంభిస్తారు. ఇది పూర్తిగా స్వదేశీ 4జీ టెక్నాలజీతో పనిచేస్తుంది. తేజస్ నెట్‌వర్క్స్ అభివృద్ధి చేసిన రేడియో యాక్సెస్ నెట్‌వర్క్ (ర్యాన్)ను కలిగి ఉంది. ఇది సీ-డాట్ (సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ టెలిమాటిక్స్) ద్వారా ఒక ప్రధాన నెట్‌వర్క్. ఇక, డిజిటల్ భారత్ నిధి ప్రాజెక్టు ద్వారా సుమారు 30 వేల గ్రామాలకు టెలికాం సేవలు అందుబాటులోకి వస్తాయని మంత్రి జ్యోతిరాదిత్య సింధియా పేర్కొన్నారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కోసం అభ్యర్థిని ప్రకటించిన బీఆర్ఎస్



హైదరాబాద్, సెప్టెంబర్ 26 (తీన్మార్ న్యూస్): జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నిక కోసం అభ్యర్థిని శుక్రవారం బీఆర్ఎస్ అధికారికంగా ప్రకటించింది. మాగంటి సునీత పేరును ఆ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఖరారు చేసినట్లు తెలిపింది. ఈ మేరకు ఎర్రవెల్లి ఫామ్‌హౌజ్‌లో కీలక నేతలతో భేటీ తర్వాత ఈ ప్రకటన వెలువడింది. మాగంటి గోపీనాథ్ హఠాన్మరణంతో ఈ నియోజకవర్గానికి ఉప ఎన్నిక అనివార్యమైన సంగతి తెలిసిందే. ఆయన సతీమణి మాగంటి సునీతే పోటీ చేస్తారని ఇది వరకే ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎన్నిక ప్రచార కార్యక్రమాల్లో అధికారికంగా ప్రకటించారు. ఇప్పుడు అధినేత ఆమోదంతో పార్టీ ప్రకటన చేసింది. అయితే ఈ ఉప ఎన్నికకు సంబంధించి షెడ్యూల్ ఇంకా విడుదల కావాల్సి ఉంది. కేసీఆర్‌కు కృతజ్ఞతలు జూబ్లీహిల్స్ ఉపఎన్నిక అభ్యర్థిత్వంపై సునీత పార్టీ అధినేత కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. మాగంటి గోపీనాథ్ పట్ల ఉన్న విశ్వాసంతో, నాపై నమ్మకం ఉంచి జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉపఎన్నికలో భారత రాష్ట్ర సమితి అభ్యర్థిగా పోటీ చేసే అవకాశం కల్పించారు. ఇందుకుగానూ పార్టీ అధినేత కేసీఆర్‌కు, కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌కు హృదయపూర్వక ధన్యవాదాలు. ఈ ఎన్నికల్లో మీ అందరి మద్దతు, ఆశీర్వాదం నాపై ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని అన్నారామె.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై కీలక వ్యాఖ్యలు



హైదరాబాద్, సెప్టెంబర్ 26 (తీన్మార్ న్యూస్): బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై రాష్ట్ర బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు ఆయన శుక్రవారం మీడియా చిట్ చాట్‌లో మాట్లాడారు. బీసీలకు రిజర్వేషన్ల పెంపుతో ఎవరికీ నష్టం లేదని తెలిపారు. బీసీలకు ఇచ్చే రిజర్వేషన్‌లతో ఎస్సీ, ఎస్టీల రిజర్వేషన్లకు ఎక్కడ ధోకా లేదని స్పష్టం చేశారు. బీసీ రిజర్వేషన్ల పెంపు దేశానికి రోల్ మోడల్ కానుందని వెల్లడించారు. బీసీ రిజర్వేషన్ల జీవోను అందరూ గౌరవించాలని అన్నారు. బీసీలకు ఇచ్చే 42 శాతం రిజర్వేషన్లపై దయచేసి కోర్టుకు వెళ్లొద్దని, అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రిజర్వేషన్ల అమలుపై చిత్త శుద్ధితో ఉన్నామని అన్నారు.

## అక్టోబర్ లోనే కొత్త డీసీసీ అధ్యక్షుల నియామకం



తెలంగాణ బ్యూరో, సెప్టెంబర్ 26 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలో డీసీసీ అధ్యక్షులు నియామకం విషయంలో కాంగ్రెస్‌లోని ఆశావాహులకు టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ గుడ్‌న్యూస్ చెప్పారు. శుక్రవారం ఢిల్లీలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో మహేశ్ కుమార్ గౌడ్ సమావేశం అయ్యారు. ఈ భేటీ అనంతరం ఆయన మీడియాకు వివరాలు తెలుపుతూ తెలంగాణలో అమలు అవుతున్న సంక్షేమ కార్యక్రమాలు, తీసుకుంటున్న ప్రజాహిత నిర్ణయాలను ఖర్గేకు వివరించినట్లు తెలిపారు. అక్టోబర్ నెలాఖరు వరకు తెలంగాణలో కొత్త డీసీసీ అధ్యక్షులు నియామకం పూర్తవుతుందని ప్రకటించారు. జిల్లాల్లో సమర్థవంతమైన నాయకత్వాన్ని రూపొందించాలని ఖర్గే ఆదేశించారని వెల్లడించారు. క్షేత్ర స్థాయిలో ప్రతిపక్షాలను దీటుగా ఎదుర్కొనే నాయకులకే బాధ్యతలు అప్పగించాలని ఖర్గే నిర్దేశించారని చెప్పుకొచ్చారు. సంస్థాగత పునర్నిర్మాణం పగడ్బందీగా, ఏ గ్రూపు ఒత్తిడికి లొంగకుండా పని చేయాలన్నారని తెలిపారు. అక్టోబర్ 4 వ తేదీ నుంచి ఏఐసీసీ పరిశీలకులు అన్ని జిల్లాల్లో పర్యటిస్తారని వెల్లడించారు. అక్టోబర్ 15 వ తేదీ కల్లా ప్రతి జిల్లాకు, డీసీసీ అధ్యక్ష పదవికి ఎంపిక చేసిన ఆరుగురు పేర్లను ఏఐసీసీ పరిశీలకులు సమర్పిస్తారని స్పష్టం చేశారు. ఈ క్రమంలోనే అక్టోబర్ నెలాఖరు కల్లా డీసీసీ అధ్యక్షుల నియామక ప్రక్రియ పూర్తవుతుందని మరోసారి నొక్కి చెప్పారు.

## సరైన పోషకహారంతో క్షయ అంతం



మహబూబాబాద్ జిల్లా, సెప్టెంబర్ 26 (తీన్మార్ న్యూస్): కురవి మండలం కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో క్షయ వ్యాధి గ్రస్థులకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారి సహకారంతో 52 మంది క్షయ వ్యాధి గ్రస్థులకు పోషకాహర కిట్లను అందించారు. ఈ సందర్భంగా స్థానిక వైద్యధికారి డా. విరజిత అధ్యక్షతన జరిగిన సమావేశం లోజిల్లా క్షయ వ్యాధి ప్రోగ్రామ్ అధికారి డా. విజయ్ కుమార్ మరియు రెడ్ క్రాస్ సొసైటీ వైస్ ప్రెసిడెంట్ డా. నెహ్రూ నాయక్ మాట్లాడుతూ క్రమం తప్పకుండ మందులు వాడితే టీబీ ని జయించవచ్చుని అని పేర్కొన్నారు. రెడ్ క్రాస్ సొసైటీ ప్రెసిడెంట్ వరప్రసాద్ మాట్లాడుతూ క్రమం తప్పని మందులతో పాటుగా మంచి ఆహారం తీసుకుంటే టీబీ ని అంతం చెయ్యవచ్చు పంపిణీ చేసిన ఆహార సక్రమంగా ఉపయోగించుకోవాలని సూచించారు. పేదల ఆరోగ్యం కోసం సమాజ సంక్షేమం కోసం రెడ్ క్రాస్ సొసైటీ సహకారం అందించటంలో ముందు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ విజయ రెడ్ క్రాస్ సొసైటీ స్టేట్ స్టేట్ మెంబెర్ రవిచంద్ర రెడ్డి, ట్రేసురర్ వెంకట్ రెడ్డి సభ్యులు వెంకన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కమ్యూనిటీ ఆఫీసర్ బిక్షపతి, హెల్త్ ఆఫీసర్ గౌస్, అనిల్, క్షయ వ్యాధి సిబ్బంది నీలిమ, అశోక్, రాకేష్, జయరాం, అక్బర్ ఆరోగ్య కార్యకర్తలు ఆశ లు పాల్గొన్నారు.

## భారీ వర్షాల దృష్ట్యా అత్యవసరమైతే తప్ప బయటికి రావద్దు

మహబూబాబాద్ జిల్లా, సెప్టెంబర్ 26 (తీన్మార్ న్యూస్): గత కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల దృష్ట్యా జిల్లా పరిధిలోని ప్రజలు మరియు మత్స్య కారులు అత్యవసరమైతే తప్ప బయటకి రావద్దని జిల్లా కలెక్టర్ తెలియజేశారు. గత 24 గంటల నుండి కురిసిన భారీ వర్షాలుకు, మరియు రాగల గం.24 నుండి గం.48లలో భారీ వర్షం కురిసే అవకాశం ఉన్నందున జిల్లా లోని మత్స్య కారులు ఎవరు కూడా చేపల వేటకు వెళ్ళవద్దని తెలియజేయడమైనది. ఉదృతంగా ప్రవహిస్తున్న వాగులు, కాలువలు, నదులు, రిజర్వాయర్లు, చెరువుల వద్దకు వెళ్ళరాదు. జలాశయాలు, చెరువులు, వాగులు, ప్రాజెక్టుల వద్దకు మత్స్యకారులు, ప్రజలు ఎవరు కూడా చేపల వేటకు వెళ్లకూడదు. మహబూబాబాద్ జిల్లా లోని ప్రతి ప్రాథమిక మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల సభ్యులు మీ సంఘ పరిధిలో ఉన్న చెరువులు, కుంటల అలుగుల దగ్గర, ప్రధాన రహదారులపై ప్రవహించే వాగులు, వంకల దగ్గర నీటి ప్రవాహం గురించి ముందస్తు సమాచారం తెలుసుకోగలరు. ప్రత్యక్షంగా వెళ్లి పర్యవేక్షించి, పోలీసులు మరియు రెవెన్యూ సిబ్బందికి అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవడానికి సమాచారం అందించగలరు.

## యాదేవీ సర్వభూతేషు లక్ష్మీ రూపేణ సంస్థితా



భూపాలపల్లి టౌన్, సెప్టెంబర్ 26 (తీన్మార్ న్యూస్): జయశంకర్ భూపాలపల్లి జిల్లా మంజూరు నగర్ లోని దసరా శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా భూపాలపల్లి మంజూరునగర్ నందు ఉన్న శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో దసరా మహోత్సవాలు ఐదవ రోజుకు చేరుకున్నాయి. ఈరోజు శ్రీ మహాలక్ష్మీ దేవిగా దుర్గమ్మ భక్తులకు దర్శనమిస్తున్నారు. అష్టలక్ష్ముల సమష్టి రూపమే మహాలక్ష్మిఅని డోలాసురుడు అనే రాక్షసుడిని వధించిందని, శక్తి త్రయంలో మధ్య శక్తి. మహాలక్ష్మిని ఉపాసిస్తే ఫలితాలు త్వరితంగా కలుగుతాయని వేద పండితులు తెలిపారు. యాదేవీ సర్వభూతేషు లక్ష్మీ రూపేణ సంస్థితా అంటే అన్ని జీవాలలోనూ ఉండే లక్ష్మీస్వరూపం దుర్గాదేవని చండీ సప్తసతి చెబుతోంది. శరన్నవరాత్రులలో మహాలక్ష్మిని పూజిస్తే సర్వ మంగళ మాంగళ్యాలు కలుగుతాయన్నారు.

ఈ కార్యక్రమంలో భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే, ఆలయ ధర్మకర్తలు గండ్ర వెంకట రమణా రెడ్డిజ్యోతిలు పాల్గొన్ని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## చాకలి ఐలమ్మ జయంతి వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే గండ్ర



భూపాలపల్లి టౌన్, సెప్టెంబర్ 26 (తీన్మార్ న్యూస్): జయశంకర్, భూపాలపల్లి జిల్లా, కేంద్రంలో చాకలి ఐలమ్మ జయంతినీ పురస్కరించుకొని, చాకలి ఐలమ్మ విగ్రహానికి, పూలమాలవేసి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో విరోచ్చితంగా పోరాటం చేసి, నాటి భూస్వాముల వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాటం చేసిన చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించుకోవడం చాలా ఆనందకరం, ఆమె యొక్క విరోచ్చిత పోరాటం నేటి యువతరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. వారి వెంట బిఆర్ఎస్ పట్టణ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**అధికారులందరూ ప్రధాన కార్య స్థానంలోనే ఉండాలి**

**కలెక్టరేట్లో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు**

**జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**




మహబూబాబాద్ జిల్లా, సెప్టెంబర్ 26 (తీన్మార్ న్యూస్): రానున్న రెండు మూడు రోజుల్లో జిల్లాలో భారీ నుండి అతి భారీ వర్షాలు పడే సూచన ఉన్నందున జిల్లా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, అధికారులందరూ క్షేత్రస్థాయి ప్రధాన కార్య స్థానంలోనే ఉండాలని, జిల్లా కలెక్టర్ ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం జిల్లా ఎస్పీ సుదీర్ రామ్నాథ్ కేకన్, సంబంధిత అన్ని విభాగాల అధికారులతో కలిసి కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వాతావరణ శాఖ సూచనల మేరకు జిల్లాలో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రజలు అవసరమైతే తప్ప బయటకు రాకూడదని, చేపల వేటకు వెళ్లకూడదని, వాగులు, వంకలు, చెరువులు, కుంటలు, జలపాతాలు, ప్రమాద స్థాయిలో ఉండే అవకాశం ఉన్నందున అటువైపు సామాన్య ప్రజలను వెళ్లకుండా స్థానిక పోలీస్, రెవెన్యూ, గ్రామపంచాయతీ, సిబ్బంది చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గత సంవత్సరం వచ్చిన వర్షాలు, వరదల నేపథ్యంలో జరిగిన అనుభవాలను దృష్టిలో ఉంచుకొని యంత్రాంగం ముందస్తు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎలాంటి ప్రాణ, ఆస్తి, పశు సంపద నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. పశువుల కాపరులు అడవికి వెళ్లే వారిని గుర్తించి ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వాలని సూచించారు. ప్రమాద స్థాయిలో ప్రవహించే నీటిమట్టాలను గుర్తించి ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇరిగేషన్, పంచాయతీరాజ్, రెవెన్యూ, పోలీస్, పంచాయతీ కార్యదర్శులు సంబంధిత అన్ని విభాగాల సిబ్బంది ప్రధాన కార్య స్థానంలోనే ఉంటూ ఎప్పటికప్పుడు పరిస్థితిని గమనించాలని ఆదేశించారు,

జిల్లాలో ప్రవహించే పాకాల, మున్నేరు, ఆకెరు, తదితర వాగులను నిత్యం గమనిస్తూ ఉండాలన్నారు. జిల్లా కలెక్టరేట్ లో భారీ వర్షాలు,వరదలపై ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, వర్షాలు, వరదల వలన సామాన్య ప్రజలు ఇబ్బంది కలిగితే వెంటనే కంట్రోల్ రూమ్ నెంబర్ 7995074803 సంప్రదించాలని ప్రజలను కోరారు. జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, మాట్లాడుతూ రానున్న వర్షాల నేపథ్యంలో పూర్తిగా పోలీసు యంత్రాంగం అప్రమత్తం గాఉంటూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటుందని, అవసరమున్న చోట వరద నివారణ సహాయక చర్యలు తీసుకోవడం కోసం సిద్ధంగా ఉండాలని సూచించారు, లైఫ్ జాకెట్లు, రిస్కు సామాగ్రి, సిద్ధంగా ఉండాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. ఈ టెలీ కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, (రెవెన్యూ) కె.అనిల్ కుమార్, జెడ్పి సీఈవో పురుషోత్తం, డిపిఓ హరిప్రసాద్, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, తహసిల్దారులు, వ్యవసాయ, ఇరిగేషన్ ఇంజనీరింగ్ తదితర విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించాలి

**అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, డీపీవో దేవరాజు**

**ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ**



ములుగు జిల్లా, సెప్టెంబర్ 26 (తీన్మార్ న్యూస్): నిబంధనలు పాటిస్తూ స్థానిక సంస్థల ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, డీపీవో దేవరాజు పేర్కొన్నారు. శుక్రవారం ములుగు జిల్లా కేంద్రంలోని జెడ్పీహెచ్ ఎస్ బాలుర, బాలికల పాఠశాలలలో జడ్పీటిసి, ఎంపిటిసి ఎన్నికల ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణకు హాజరైన అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారుల పాత్ర కీలకమన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధంగా ఉండాలని అన్నారు. అన్ని అంశాలపై అవగాహన పెంచుకొని అధికారులు, సిబ్బంది సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. ఎన్నికల నిర్వహణలో ఏవైనా అనుమానాలు, ఇబ్బందులు ఉంటే ఉన్నత అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఓటర్లకు ఇబ్బంది రాకుండా పోలింగ్ కేంద్రాల వద్ద సరిపడా స్ట్రాంగ్ రూములు, బ్యాలెట్ బాక్సులు, తాగునీరు, మరుగుదొడ్లు, వీల్ చైర్లు తదితర సౌకర్యాలతో పాటు ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామగ్రి ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎన్నికల వేళ పొరపాట్లకు తావివ్వ కుండా ప్రతిక్షణం అప్రమత్తంగా ఉంటూ పారదర్శకంగా వ్యవహరించాలని పేర్కొన్నారు. హ్యాండ్ బుక్ లో ఉన్న నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నా రు. సందేహాలు నివృత్తి చేసుకొని ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేలా కృషి చేయాలన్నారు. చెక్ లిస్ట్ తయారు చేసుకుని నిబద్ధతతో పనిచేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైన ర్లు సూర్య నారాయణ, మధు సుధన్, రాజేష్ కుమార్,రవీందర్, శ్రీకాంత్, వెంకటేశ్వర్ రెడ్డి, రమేష్, సతీష్, మహేందర్, మధు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కష్టాల్లో గ్రామపంచాయతీ కార్యదర్శులు

**పండుగ సమయంలో జీతాలు రాక ఇబ్బందులు**




భూపాలపల్లి, సెప్టెంబర్ 26 (తీన్మార్ న్యూస్): జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని గ్రామ పంచాయతీ కార్యదర్శుల పరిస్థితి అధ్వానంగా మారింది. బతుకమ్మ, దసరా పండుగలు, దగ్గరకి సమీపిస్తున్న తరుణంలో, వారికి ఏమి చేయాలో తెలియని పరిస్థితిలో దీనంగా ఉన్నారు. జిల్లాలోని ప్రతి గ్రామంలో గత 18 నెలల నుండి ఎలాంటి నిధులు రాక, ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పటికే గ్రామాలలో లక్షల కొద్ది గ్రామ కార్యదర్శులు అప్పులు చేసి, గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలకు పెట్టడం జరిగింది. గ్రామాల్లో 14 నెలల నుండి ఇంటి పన్నులు నల్ల పన్నులు బిల్లులు చేసి జమ చేసిన నిధులు కూడా రావడం లేదు. పండుగ సమీపిస్తున్న తరుణంలో గ్రామాల్లోని ప్రజల ఒత్తిడికి దిక్కుతోచని స్థితిలో గ్రామపంచాయతీ కార్యదర్శులు ఉన్నారు. ఇప్పటికే గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలకు, మా జీతాలతో పాటు, అప్పులు చేసి అభివృద్ధి చేసి ఉన్నాము. గ్రామాల్లో పండుగ సమయంలో వీధిలైట్లు, పరిసరాల పరిశుభ్రత, బతుకమ్మ, వేడుకలకు ఏర్పాట్లు చేయడంలో గ్రామపంచాయతీ కార్యదర్శుల పాత్ర కీలకం, కానీ నిధులు రాక గ్రామాల్లో ప్రజల యొక్క ఆగ్రహానికి గురికాక తప్పడం లేదని, గ్రామ కార్యదర్శిలు వాపోయారు. అలాగే గ్రామపంచాయతీలో పనిచేస్తున్న కార్మికుల పరిస్థితి కూడా, అధ్వానంగా మారింది. దసరా, బతుకమ్మ పండుగ సమయంలో జీతాలు రాక ఇబ్బందులకు గురవుతున్నారు. కావున ప్రభుత్వ యంత్రాంగం, అధికారులు తక్షణమే నిధులు, కేటాయించి గ్రామాల అభివృద్ధికి తోడ్పడాలని, గ్రామపంచాయతీ కార్యదర్శులు, ఆకాంక్షించారు.

# నేడు, రేపు భారీ వర్ష సూచన

**ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**
**మొదటి ప్రమాద హెచ్చరికలో గోదావరి**
**క్షేత్రస్థాయిలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి**
**అధికారులు, సిబ్బంది అందరూ అందుబాటులో ఉండాలి**
**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**



ములుగు జిల్లా, సెప్టెంబర్ 26 (తీన్మార్ న్యూస్): నేడు, రేపు రెండు రోజులు భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ చేసిన హెచ్చరికల నేపథ్యంలో అందరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సూచించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. వర్షాల నేపథ్యంలో తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై టెలికాన్ఫరెన్స్ నిర్వహించి అధికారులకు దిశా నిర్దేశం చేశారు. భారీ వర్ష సూచనల నేపథ్యంలో ఎలాంటి అత్యవసర పరిస్థితులు తలెత్తినా, సమర్థవంతంగా ఎదుర్కొనేలా అన్ని విధాలుగా సన్నద్ధం అయి ఉండాలని సూచించారు. ఎక్కడ కూడా ప్రాణ నష్టం, ఆస్తి నష్టం, మూగ జీవాలు ప్రాణాలు కోల్పోకుండా ముందస్తుగానే జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అధికారులు, సిబ్బంది అందరూ అందుబాటులో ఉండాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో విధుల్లో ఉంటూ, అనుక్షణం అప్రమత్తంగా వ్యవహరించాలని, ప్రస్తుత పరిస్థితుల్లో ప్రభుత్వ యంత్రాంగం యావత్తు అండగా ఉందనే భరోసాను ప్రజలకు కల్పించాలని హితవు పలికారు. ముఖ్యంగా రెవెన్యూ, పోలీస్, వైద్యారోగ్య, ఇరిగేషన్, విద్యుత్, పంచాయతీ రాజ్, రోడ్లు-భవనాల శాఖలు, విపత్తు నిర్వహణ సంస్థలు రాబోయే రెండు రోజుల పాటు అప్రమత్తంగా ఉంటూ, క్షేత్రస్థాయిలో పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. అత్యవసర పరిస్థితులు తలెత్తితే వెంటనే సమాచారం అందించాలన్నారు. ప్రజలు అత్యవసర పరిస్థితులు ఏర్పడితే కలెక్టరేట్ లోని కంట్రోల్ రూమ్ కు సమాచారం అందించవచ్చని కలెక్టర్ సూచించారు. ప్రజలు కూడా ఎవరికి వారు అప్రమత్తంగా ఉంటూ, తగు జాగ్రత్తలు పాటించాలని హితవు పలికారు. లోతట్టు ప్రాంతాలు,

నదీ పరీవాహక ప్రాంతాల ప్రజలను ముందుగానే అప్రమత్తం చేయాలని అధికారులకు సూచించారు. ఆయా శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పని చేస్తూ, జిల్లాలో ఎక్కడ కూడా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అప్రమత్తతతో వ్యవహరించాలని అన్నారు. విధుల పట్ల ఎవరైనా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ స్పష్టం చేశారు. లో లెవెల్ వంతెనలు, కాజ్ వేల మీదుగా వరద ప్రవాహం ఉన్న సమయాలలో రాకపోకలను నిషేధించాలని, చెరువులు, కాలువలు, నదులలో చేపల వేట, ఈత కోసం ఎవరూ వెళ్ళకుండా కట్టడి చేయాలన్నారు. భారీ వర్షాల వల్ల చెరువులు, కాలువ కట్టలు తెగి పోకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని, నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని హితవు పలికారు. భారీ వర్షాలు, ఈదురుగాలులకు విద్యుత్ స్తంభాలు, వైర్లు తెగిపోవడం, ట్రాన్స్ఫార్మర్లు కూలిపోవడం వంటివి చోటుచేసుకున్న సందర్భాలలో యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరణ చర్యలు చేపట్టాలని ట్రాన్స్కో అధికారులను ఆదేశించారు. ఎక్కడైనా రోడ్లు తెగిపోవడం వంటివి జరిగితే, ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా ట్రాఫిక్ మళ్లింపు చేపట్టి రాకపోకలను పునరుద్ధరించాలని, జనజీవనం స్తంభించిపోకుండా, ప్రజలకు అసౌకర్యం కలుగకుండా తక్షణ చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, దారిమళ్ళింపు చర్యలలో పోలీసు అధికారులు, సిబ్బంది క్రియాశీలంగా పాల్గొనాలని సూచించారు. పురాతన, శిథిలావస్థకు చేరిన భవనాలలో ఉంటున్న వారిని వెంటనే ఖాళీ చేయించాలని, లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రదేశాలకు తరలించాలన్నారు. పునరావాస కేంద్రాలను ముందుగానే గుర్తిస్తూ, అవసరమైన సమయంలో వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలను అక్కడికి తరలించి ఆహారం, ఇతర సదుపాయాలు సమకూర్చేలా ఏర్పాట్లు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. భారీ వర్షాలతో వరద జలాలు ఏర్పడి సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశాలు ఉన్నందున ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, అన్ని పీ.హెచ్.సీలు, ఆసుపత్రులలో సరిపడా మందుల స్టాక్ ను అందుబాటులో పెట్టుకుని, వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండేలా పర్యవేక్షణ చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారికి ఆదేశించారు. భారీ వర్ష సూచన నేపథ్యంలో జిల్లా యంత్రాంగం అన్ని విధాలుగా అప్రమత్తమై ఉన్నదని, ఎలాంటి పరిస్థితులు తలెత్తిన సమర్ధవంతంగా ఎదుర్కొనేందుకు సన్నద్ధంగా ఉన్నామని, ప్రజలు ఆందోళనకు గురి కావద్దని కలెక్టర్ తెలిపారు. వర్షాకాలం దృష్ట్యా తక్షణ సహాయం కొరకు కలెక్టరేట్ టోల్ ఫ్రీ నెంబర్ 18004257109 కు కంట్రోల్ రూమ్‌లో 24 గంటలు అధికారులు, సిబ్బంది షిఫ్టుల వారిగా అందుబాటులో ఉంటూ, వర్షానికి, జలమాయమైయ్యే ప్రాంతాల సమస్య కు సంబంధించిన ఫిర్యాదులు అందిన వెంటనే సంబంధిత శాఖల అధికారులను తక్షణ పరిష్కార నిమిత్తం పంపడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. వరద ఉధృతి ఎక్కువ ఐతే వెంటనే జిల్లా యంత్రాంగం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు వెళ్లాలని సూచించారు. ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తుందని ప్రజలు సహకరించాలని కలెక్టర్ పేర్కొన్నారు.

# వీరనారి చాకలి ఐలమ్మ గొప్ప పోరాట యోధురాలు

**ఘనంగా చాకలి ఐలమ్మ 130వ జయంతి వేడుకలు**
**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**



ములుగు జిల్లా, సెప్టెంబర్ 26 (తీన్మార్ న్యూస్): వీరనారి చాకలి ఐలమ్మ గొప్ప పోరాట యోధురాలు, ఆమె ఆశయాలను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సంఘ నాయకులతో కలసి చాకలి ఐలమ్మ చిత్ర పటానికి పూల మాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చాకలి ఐలమ్మ వీరోచిత పోరాటం ఎప్పటికీ మర్చిపోలేనిదని, ఆమె ధైర్యసాహసాలు, సమానత్వం కోసం చేసిన త్యాగాలు నేటి తరాలకు స్ఫూర్తిగా నిలవాలని పేర్కొన్నారు. చాకలి ఐలమ్మ భూ హక్కుల కోసం పోరాడిన తొలి మహిళా పోరాటయోధురాలుగా చరిత్రలో చిరస్థాయిగా నిలిచారన్నారు. పోరాటం సామాజిక సమానత్వానికి, మహిళా సాధికారతకు నాంది పలికిందని, ఈ తరం యువత ఆమె స్ఫూర్తిని అనుసరించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రెవెన్యూ మహేందర్ జి మాట్లాడుతూ చాకలి ఐలమ్మ కేవలం ఒక మహిళ మాత్రమే కాదు, సామాజిక చైతన్యానికి మార్గదర్శి, ఆమెను స్మరించుకోవడం ద్వారా కొత్త తరాలు సమాజ నిర్మాణానికి దిశా నిర్దేశం పొందుతాయి అని అన్నారు. ఈ సందర్భంగా రజక సంఘం నాయకులు మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు నిర్వహించడం ద్వారా ఆమె త్యాగాలను స్మరించుకోవడం, కొత్త తరాలకు తెలియజేయడం జరుగుతోందనీ, ఆమెను ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.వీర నారీ చాకలి ఐలమ్మ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం అధికారికంగా జరపడం సంతోషాన్ని కలిగిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమములో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి యం.సర్దార్ సింగ్, మణికంట రజక సంఘం చాకలి ఐలమ్మ జయంతి నిర్వహణ కమిటి అధ్యక్షుడు నగరపు రమేష్, ఉపాధ్యక్షుడు పరికిరాల రవి, ప్రధాన కార్యదర్శి చాపర్తి రాజు, కోశాధికారి ఎన్నిండ్ల మహేందర్, రజక సంఘం మహిళహాఉాధ్యక్షురాలు బండి అరుణ,హాసహాయ కార్యదర్శి గూడెల్ళి ఓదెలు, కొత్త పెల్లి దయాకర్, సలహాదారులు నేరెళ్ళ శంకర్, జాలిగం శ్రీనివాస్, కమిటి సభ్యులు పావురాల బిక్షపతి, వడ్డేపల్లి సారంగపాణి నాంపెల్లి స్వామి, వైనాల సదానందం, బి సి వెల్ఫేర్హాశాఖా ఉద్యోగులు సాదలు, కుమారస్వామి, ప్రతాప్,నాల్గోవ తరగతుల ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

# మహర్షి కళాశాలలో ఎన్ఎస్ఎస్ క్యాంపు ముగింపు సమావేశం

## వాలంటీర్ల సేవలకు బహుమతులు అందించిన యాజమాన్యం






ములుగు, సెప్టెంబర్ 26 (తీన్మార్ న్యూస్): ములుగు జిల్లాలోని మహర్షి డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన ఎన్ఎస్ఎస్ ఏడు రోజుల ప్రత్యేక క్యాంపు ముగింపు సమావేశాన్ని కళాశాల కరస్పాండెంట్ తుమ్మ పిచ్చి రెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పండెంట్ మాట్లాడుతు ఏడు రోజులలో వాలంటీర్లు చేసిన సేవా కార్యక్రమాలను అభినందించారు. ఎన్ఎస్ఎస్ క్యాంపు ద్వారా విద్యార్థి వ్యక్తిగత నైపుణ్యాలు అభివృద్ధి చెందడమే కాకుండా మానసిక సమస్యలు తొలగి విద్యార్థి కమ్యూనికేషన్ స్కిల్స్ అభివృద్ధి చెందుతాయని దీని ద్వారా భవిష్యత్తులో ఎదురయ్యే సమస్యలను సులభంగా పరిష్కరించుకోగలుగుతారని సూచించారు. వాలంటీర్లు చేసిన సేవలు గాను వారికి కళాశాల యాజమాన్యం బహుమతులు అందించి వారి సేవలను కొనియాడారు. తదుపరి ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఎయిడ్స్ వ్యాధి వ్యతిరేక ర్యాలీని ములుగు జిల్ల పరిసరాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎన్ సంజయ్ కుమార్, ప్రోగ్రాం ఆఫీసర్ తడక సుధాకర్, డైరెక్టర్ ఎస్ వెంకట్ రెడ్డి, అధ్యాపకులు ఎస్ కుమార్, కె నరేష్, ఆర్ శాంత కుమార్, వంశీ , అభిలాష్, రమ్య మరియు , వాలంటీర్లు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియపై సమగ్ర అవగాహన ఉండాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**




జయశంకర్ భూపాలపల్లి జిల్లా, సెప్టెంబర్ 26 (తీన్మార్ న్యూస్): స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియపై పిఓలు, ఏపీవోలు సమగ్ర అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై పిఓలు, ఏపీవోలుకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సర్వం సన్నదంగా స్పష్టం చేశారు. ఎన్నికల ప్రక్రియ చాలా ముఖ్యమైనదని ఎలాంటి లోటుపాట్లు లేకుండా పకడ్బందీగా న నిర్వహించేందుకు ఎన్నికల ప్రక్రియపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఆర్ ఓ, ఏఆర్వోలు ఈ శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. మరో విడత రెండో విడత శిక్షణ కార్యక్రమం నిర్వహించడంతో పాటు నిర్వహించిన శిక్షణపై ఎన్నికల సంగం సూచనలు మేరకు పరీక్ష నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. బ్యాలెట్ పేపర్ పద్దతిలో ఎన్నికలు ఉంటాయని పోలింగ్ కేంద్రంలో చేయాల్సిన ఏర్పాట్లు, పోలింగ్ నిర్వహణ తదితర అంశాలను మాస్టర్ ట్రైనర్లు సమగ్రంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరిస్తారని, ఏదేని సందేహాలు ఉంటే నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిపిఆర్ఓ శ్రీనివాస్, సిపిఓ బాబురావు, భూపాలపల్లి ఎంపీడీవో నాగరాజు, ఆర్వోలు, ఏ ఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజానీకానికి స్ఫూర్తిదాయకం చాకలి ఐలమ్మ



మల్లంపల్లి, సెప్టెంబర్ 26(తీన్మార్ న్యూస్): చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా బిఆర్ఎస్ పార్టీటౌన్ ప్రెసిడెంట్ చీదర సంతోష్ మండల యూత్ అధ్యక్షుడు మొర్రి రాజుయాదవ్ ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు. మల్లంపల్లి మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ 130వ జయంతి సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది. తెలంగాణ ప్రజలకుచాకలి ఐలమ్మ స్ఫూర్తిదాయకమని బిఆర్ఎస్ టౌన్ ప్రెసిడెంట్ చీదర సంతోష్ అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటయోధురాలు చాకలి ఐలమ్మ భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకిరివిముక్తి కోసం పోరాడిన వీర వనిత చాకలి ఐలమ్మ అనిఅన్నారు. మొర్రి రాజుయాదవ్ మాట్లాడుతు పోరాటాల ద్వారానే ఏదైనా సాధ్యమని వేట్టిచాకిరికి విముక్తికి చరమగీతం పాడుతు నైజం దొరల దేశ్ముకుల భూస్వాముల విధానాలకు వ్యతిరేకంగా పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ మహిళ లోకానికి తెలంగాణ పురిటి గడ్డకే స్ఫూర్తిదాయకంగా చాకలి ఐలమ్మ నిలిచిందన్నారు.చాకలి ఐలమ్మను ఆదర్శంగా తీసుకొని యువత ప్రశ్నించే తత్వాన్ని పెంపొందించుకోవాలని ప్రజల పక్షాన అనునిత్యం కొట్లాడితే ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి ఉంటారని అనడానికి నిదర్శనమే చాకలి ఐలమ్మ అని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మాచర్ల ప్రభాకర్,మాజీ వార్డ్ మెంబర్ బొమ్మకంటిరమేష్, యువజన విభాగం జిల్లా అధికార ప్రతినిధి రేనుకుంట్ల సురేష్, మహమ్మద్ చోటు, కట్ల గణపతి, బైకాని సంపత్, వికాస్, మహమ్మద్ యాకుబ్ ఉపేందర్, పార్టీ కార్యకర్తలు యువకులు దితరులు పాల్గొన్నారు.

# బహుజన పోరుబిడ్డ చాకలి ఐలమ్మ

**బీఆర్ఎస్ నాయకులు చాగంటి రమేష్**



హనుమకొండ, సెప్టెంబర్ 26 (తీన్మార్ న్యూస్): బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో శుక్రవారం రోజున చాకలి ఐలమ్మ 130 వ జయంతి వేడుకలను నిర్వహించారు. మొదట చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో నాయకులు పోలపెల్లి రామ్మూర్తి, సల్వాజీ రవీందర్ రావు, పబ్బోజు శ్రీకాంత్ చారి, జేకే, శ్రీనివాస్, మహేందర్, ఎండీ గౌస్ ఖాన్, రాజ్ కుమార్, దేవేందర్, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# దుర్గామాత ఆశీస్సులతో అందరూ సంతోషంగా ఉండాలి

## ఆలయ భక్త కమిటీ అధ్యక్షులు రఘుసాల తిరుపతి





కొత్తపల్లి గోరి సెప్టెంబర్ 26 (తీన్మార్ న్యూస్): జయశంకర్ భూపాలపల్లి జిల్లా, కొత్తపల్లి గోరి మండల కేంద్రంలోని, నవదుర్గ ఆలయంలో, శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 05 వ రోజుమహాలక్ష్మి దేవి అలంకరణలో దర్శనం, సందర్భంగా మహాలక్ష్మి అమ్మవారిని దర్శించుకొని పూజా కార్యక్రమం లో దంపతులతో పాల్గొన్న,భక్త కమిటీ గౌరవ అధ్యక్షులు రఘుసాల తిరుపతి దర్శించుకుని, అమ్మవారికి మంగళహారతి ఇచ్చి, ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులను పొందారు. ఈ సందర్భంగా రఘుసాల తిరుపతి మాట్లాడుతూ దుర్గామాత ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో పాడిపంటలతో సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు.

# 4వ బెటాలియన్లో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు





మామునూరు, సెప్టెంబర్ 26 (తీన్మార్ న్యూస్): మామునూరు నాలుగో బెటాలియన్ ఆవరణలో చాకలి ఐలమ్మ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమాండెంట్ డి.శివప్రసాద్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా కమాండెంట్ మాట్లాడుతూ ఐలమ్మ నేటి తెలంగాణాలోని విసునూరు గ్రామానికి దగ్గరలో ఉన్న పాలకుర్తి గ్రామానికి చెందినది. ఐలమ్మకు ఇదే గ్రామానికి చెందిన నర్సయ్యతో 14సంవత్సరాల వయస్సులో వివాహం జరిగింది. వీరికి ఇద్దరు కొడుకులు. ఆకాలంలో తెలంగాణాలోని గ్రామాలు దేశ్ ముఖ్ ల పాలనలో ఉండేవి. పాలకుర్తి గ్రామం కూడా విసునూరు రామచంద్రారెడ్డి అనే దేశముఖ్ ఆధీనంలోనే ఉండేది. దేశ్ ముఖ్ ల ఆగడాలకు అంతు ఉండేది కాదు. ఇతను ఐలమ్మ సాగుచేస్తున్న పొలం తనదని దొంగపత్రాలు తయారుచేసి పొలం స్వాధీనం చేసుకుంటానికి రజాకార్లతో కలసి వస్తాడు. కానీ ఐలమ్మ జనం సాయంతో తిప్పికొడుతుంది. స్వాతంత్ర్యానంతరం ఐలమ్మకు స్వాతంత్ర్య సమర యోధుల పింఛను కూడా రాలేదు ఆకాలంలో ఏ నాయకుడూ పట్టించుకోలేదు. అవసాన దశలో పేదరికంతో బాధ పడింది. మనుమరాలి ఇంట్లో శేష జీవితం గడిపింది. వీరనారి ఐలమ్మ 1985 సెప్టెంబర్ 10న చనిపోయిందని తెలియజేశారు. చాకలి ఐలమ్మ వంటి వీరవనిత యొక్క ధైర్యసహసాలు నేటి మహిళలు ఆదర్శంగా తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్స్ కృష్ణ ప్రసాద్, శ్రీనివాస రావు, వీరన్న, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు విజయ్, రాజ్ కుమార్, కృష్ణ మరియు రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్స్, బెటాలియన్ సిబ్బంది, మినిస్ట్రియల్ సిబ్బంది పాల్గొన్నారు.

# వర్షాల కారణంగా బతుకమ్మ కుంట ప్రారంభోత్సవం వాయిదా

## ఈ మేరకు ప్రకటించిన హైడ్రా



హైదరాబాద్, సెప్టెంబర్ 26 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్లో ఎడతెరిపి లేని వర్షాల కారణంగా బతుకమ్మ కుంట ప్రారంభోత్సవం వాయిదా పడింది. భారీ వర్షాల నేపథ్యంలో బతుకమ్మ కుంట ప్రారంభోత్సవం వాయిదా వేసినట్లు హైడ్రా శుక్రవారం ఉదయం ఓ ప్రకటనలో తెలిపింది. కాగా, సీఎం రేవంత్ చేతుల మీదుగా వచ్చే ఆదివారం ప్రారంభోత్సవానికి హైడ్రా సన్నాహాలు చేస్తున్నట్టు సమాచారం. ఇదిలా ఉండగా అంతకుముందు బతుకమ్మ కుంటపై హైడ్రా స్పందిస్తూ కబ్జాల కోరల్లో చిక్కుకున్న చెరువు నేడు జీవం పోసుకుంది. ముళ్ల పొదలు, పిచ్చి మొక్కలతో అటువైపు చూడాలంటేనే భయపడే విధంగా ఉన్న బతుకమ్మ కుంట నేడు జలకళతో చూడముచ్చటగా తయారయ్యింది. కబ్జాల చెరను విడిపించుకుని కనువిందు చేస్తోంది. నగర భవిష్యత్తుకు బాటలు వేస్తున్న హైడ్రాకు బతుకమ్మ కుంట ప్రేరణగా నిలిచింది. వరద నివారణకు బతుకమ్మకుంట బాటలు వేసింది. నగరవ్యాప్తంగా చెరువులు అభివృద్ధి చెందితే వరదలు చాలావరకు నివారించవచ్చునని బతుకమ్మకుంట నిరూపించిందని హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలిపారు.

# మరోమారు ట్రంప్ సుంకాల బాదుడు

- ఫార్మా ఉత్పత్తులపై వందశాతం ట్యాక్స్
- భారతీయ ఔషధ పరిశ్రమలు లక్ష్యంగా సుంకాలు



**వాషింగ్టన్, సెప్టెంబర్ 26:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి సుంకాలతో విరుచుకుపడ్డారు. ఫార్మా దిగుమతులపై భారీగా సుంకాలు విధిస్తూ బాంబు పేల్చారు. బ్రాండెడ్, పేటెంట్ ఉన్న ఔషధ ఉత్పత్తుల దిగుమతులపై 100 శాతం సుంకాలు విధిస్తామని ప్రకటించారు. అమెరికాలో ప్లాంట్లను నిర్మిస్తున్న విదేశీ ఔషధ తయారీ సంస్థలకు ఈ సుంకాలు వర్తించవని పేర్కొన్నారు. అదేవిధంగా అప్హోస్టర్డ్ ఫర్నిచర్పై 30 శాతం, భారీ ట్రక్కులపై 25 శాతం దిగుమతి సుంకాలు విధించనున్నట్లు వెల్లడించారు. అలాగే కిచెన్ క్యాబినెట్, బాత్రూమ్ వానిటీలపై 50 శాతం టారీఫ్లు విధిస్తున్నట్లు చెప్పారు. ఈ నిర్ణయం అక్టోబర్ 1 నుంచి అమల్లోకి తీసుకొస్తామన్నారు. జాతీయ భద్రతతో పాటు ఇతర కారణాలను పరిగణనలోకి తీసుకుని ఈ టారిఫ్లు విధిస్తున్నట్లు- తన సోషల్ మీడియా మాధ్యమం ట్రూత్ ద్వారా ట్రంప్ తెలిపారు. అమెరికా అధ్యక్షుడు తీసుకున్న ఈ నిర్ణయంతో భారతీయ ఫార్మా పరిశ్రమపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉంది. భారత ఫార్మా కంపెనీలకు అమెరికా అతిపెద్ద మార్కెట్గా ఉంది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో భారత్ మొత్తంగా 27.9 బిలియన్ డాలర్ల విలువైన ఫార్మా ఉత్పత్తులను విదేశాలకు ఎగుమతి చేసింది. ఇందులో 8.7 బిలియన్ డాలర్ల విలువైన ఔషధాలు అమెరికాకే ఎగుమతి అయ్యాయి. అంటే మొత్తం ఎగుతుల్లో ఇది 31 శాతం. ఇక అగ్రరాజ్యంలో ఉపయోగించే జనరిక్ ఔషధాల్లో 45 శాతం, బయోసిమిలర్ ఔషధాల్లో 15 శాతం మన దేశం నుంచి సరఫరా చేసినవే కావడం గమనార్హం.

# ఒక్కో మహిళా ఖాతాలో పది వేలు

- బీహార్లో ఎన్నికల తాయిలం
- మహిళా రోజ్గార్కు ప్రధాని మోడీ ప్రారంభం





**న్యూఢిల్లీ/పాట్నా, సెప్టెంబర్ 26:** అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తోన్న తరుణంలో బిహార్ ప్రభుత్వం అక్కడి మహిళలకు నవరాత్రి కానుక అందించింది. ఒక్కొక్కరికీ రూ.10వేలు చొప్పున 75లక్షల మంది మహిళల ఖాతాల్లో డబ్బు జమ చేసింది. శుక్రవారం ప్రధాని నరేంద్రమోదీ 'ముఖ్యమంత్రి మహిళా రోజ్గార్ యోజన' ప్రారంభించడం ద్వారా నేరుగా వారి ఖాతాల్లోకి నగదు బదిలీ చేశారు. దిల్లీలో ఉన్న మోదీ వర్చువల్గా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. దీనికి బిహార్ ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్, ఇతర మంత్రులు హాజరయ్యారు. రూ.7,500 కోట్లతో బిహార్లోని ఎన్డీయే ప్రభుత్వం ఈ పథకాన్ని తీసుకు వచ్చింది. మహిళా సాధికారత, స్వయంఉపాధి కల్పించడం దీని ఉద్దేశం. ప్రతి కుటుంబంలో ఒక మహిళకు ఈ స్కీమ్ కింద రూ.10వేలు నేరుగా అందాయి. తర్వాత వివిధ దశల్లో ఆ సహాయం రూ.2 లక్షల వరకు ఉండనుంది. స్వయంఉపాధి కోసం పశుపోషణ, వ్యవసాయం, -టైలరింగ్ వంటి రంగాల్లో ఆ మొత్తాన్ని ఉపయోగించుకోవచ్చని ప్రభుత్వం ఓ ప్రకటనలో వెల్లడించింది.. ఈ కార్యక్రమం సందర్భంగా లబ్ధిదారులను ఉద్దేశించి మోదీ మాట్లాడారు. ఈ నవరాత్రి సందర్భంగా బిహార్ మహిళల సంతోషంలో నేనూ భాగమైనందుకు ఆనందంగా ఉంది. ఇక్కడ నాకు స్క్రీన్పై లక్షలాదిమంది మహిళలు కనిపిస్తున్నారు. వారి ఆశీర్వాదాలు మాకు గొప్ప బలం అని పేర్కొన్నారు. ప్రధానమంత్రి మోదీ మీకోసం పని చేస్తున్నారు. గత ప్రభుత్వం అలా కాదు. లాలూ ప్రసాద్ యాదవ్ను ఉద్దేశించి మాట్లాడుతూ... సీఎం పదవిని కోల్పోయినప్పుడు.. తన సతీమణిని ముఖ్యమంత్రిని చేశారు. తన కుటుంబం గురించి మాత్రమే ఆందోళన చెందారు. మేం మాత్రం బిహార్ ప్రజలందరి కోసం పనిచేస్తామని విపక్ష ఆర్జేడీపై నీతీశ్కుమార్ విమర్శలు చేశారు.

# తిరుమల లడ్డూ కేసు





**చిన్నప్పన్నను ఇంటరాగేషన్లో వేధిస్తే ఫిర్యాదు చేయొచ్చు కదా" అంటూ సీజేఐ కీలక వ్యాఖ్యలు**

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 26:** తిరుమల లడ్డూ కేసు విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయి కీలక వ్యాఖ్యలు వ్యాఖ్యలు చేశారు. తిరుమల లడ్డూ కేసులో సీబీఐ పిటిషన్పై సుప్రీంకోర్టు శుక్రవారం విచారణ జరిపింది. తిరుమల లడ్డు కేసులో సిట్ పనిచేయడం ఆపేసిందా? అంటూ సీజేఐ ప్రశ్నించారు. "సిట్ వేరొక అధికారికి అధికారాలు బదలాయించకూడదా? చిన్నప్పన్నను ఇంటరాగేషన్లో వేధిస్తే ఫిర్యాదు చేయొచ్చు కదా" అంటూ సీజేఐ వ్యాఖ్యానించారు. చిన్నప్పన్నకు సిట్లో లేని అధికారి నోటీసు ఇవ్వడం సుప్రీంకోర్టు ఆదేశాలను అతిక్రమించడమేనని ఏపీ హైకోర్టు ఇచ్చిన తీర్పును సీబీఐ సవాల్ చేసింది. జస్టిస్ బీఆర్ గవాయి ధర్మాసనం.. ఈ పిటిషన్ విచారణకు స్వీకరించింది. ఏపీ హైకోర్టు తీర్పుపై సుప్రీంకోర్టు స్టే విధించింది. ప్రతివాదులకు నోటీసులు జారీ చేసింది. కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశాలు జారీ చేసింది. తదుపరి విచారణను వాయిదా వేసింది.

# అమెరికా ప్రసంగం వివాదం

## హైకోర్టులో రాహుల్ గాంధీకి చుక్కెదురు




**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 26:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి అలహాబాద్ హైకోర్టులో చుక్కెదురైంది. తన వ్యాఖ్యలపై దర్యాప్తునకు వారణాసి ప్రత్యేక కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను సవాలు చేస్తూ రాహుల్ దాఖలు చేసిన పిటిషన్ను న్యాయస్థానం కొట్టివేసింది. దీంతో రాహుల్ వ్యాఖ్యలపై విచారణకు మార్గం సుగమమైంది. గతేడాది అమెరికా పర్యటనలో ఓ వర్గాన్ని ఉద్దేశించి రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై వారణాసి ప్రత్యేక కోర్టు రివిజన్ పిటిషన్ను స్వీకరించింది. దీనిని సవాలు చేస్తూ రాహుల్ అలహాబాద్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయగా, తాజాగా విచారణ చేపట్టిన న్యాయస్థానం దానిని తోసిపుచ్చింది. అమెరికా పర్యటనలో భాగంగా గతేడాది వర్జీనియాలో భారతీయ సంతతి ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న రాహుల్ గాంధీ.. కొన్ని వర్గాలు, భాషలు, మతాలను ఆర్ఎస్ఎస్ అభద్రతా భావానికి గురిచేస్తోందని ఆరోపించారు. ఇలా భారత్లో మత స్వేచ్ఛపైనే పోరాటం జరుగుతోందని, రాజకీయాల గురించి కాదన్నారు. ఈ సందర్భంగా ఓ వ్యక్తి అడిగిన ప్రశ్నకు బదులిస్తూ.. ముందు కూర్చొన్న వారిలో తలపాగాతో ఉన్న వ్యక్తిని ఉద్దేశిస్తూ- సిక్కులు తలపాగాలు, కడియాలు ధరించవచ్చా? వారు గురుద్వారాకు వెళ్లగలుగుతున్నారా? అనే వాటిపైనే భారత్లో ఘర్షణలు జరుగుతున్నాయన్నారు. అన్ని మతాలకూ ఇదే పరిస్థితి తప్పడం లేదన్నారు. ఈ వ్యాఖ్యలను బీజేపీ తీవ్రంగా తప్పుపట్టింది.

# బసరత్ ఖాన్ ఇళ్లల్లో ముగిసిన ఈడీ సోదాలు

## సోదాను స్వాగతించిన బండి సంజయ్



**హైదరాబాద్,సెప్టెంబర్ 26:** నగరంలో లగ్జరీ కార్ల విక్రయాల డీలర్ బసరత్ ఖాన్ ఇల్లు, కార్యాలయంతో పాటు అతని స్నేహితుల ఇళ్లలో ఈడీ సోదాలు ముగిశాయి. దాదాపు 6 గంటలకు పైగా అధికారులు సోదాలు నిర్వహించారు. ఫెమా ఉల్లంఘన కేసులో బసరత్ ఖాన్ను ఇప్పటికే అహ్మదాబాద్ ఈడీ అధికారులు అరెస్టు చేశారు. రాజకీయ నాయకులు, వ్యాపారులకు ఆయన లగ్జరీ కార్లు అమ్మినట్టు ఈడీ గుర్తించింది. విదేశాల నుంచి తెచ్చిన కార్లకు పన్ను ఎగవేత ఆరోపణలతో ఈడీ సోదాలు చేపట్టింది. బసరత్ ఖాన్ ఎవరికి కార్లు విక్రయించారనే దానిపై కూడా ఈడీ అధికారులు ఆరా తీశారు. రూ.కోట్ల మేర కస్టమ్స్ మోసం కేసులో గతంలోనూ బసరత్ ఖాన్ అరెస్టయ్యారు. అక్రమ కార్ల దిగుమతులపై ఈడీ దర్యాప్తును స్వాగతిస్తున్నట్లు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తెలిపారు. దేశ ఖజానాకు నష్టం కలిగించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విక్రేతలతోపాటు కొనుగోలుదారుల పై విచారణ జరపాలన్నారు.

# లద్దాఖ్లో అల్లర్ల ప్రమేయం

## పర్యావరణవేత్త సోనమ్ వాంగ్చుక్ అరెస్టు



**లేహ్, సెప్టెంబర్ 26:** లద్దాఖ్లో చోటు చేసుకున్న అల్లర్లకు కారకుడిగా భావిస్తున్న పర్యావరణ వేత్త సోనమ్ వాంగ్ చుక్ను పోలీసులు అరెస్టు చేశారు. రెండు రోజుల క్రితం వాంగ్చుక్ ప్రకటనలతోనే లేహ్లో హింసాత్మక ఘటనలు జరిగాయని కేంద్రం ప్రకటన విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఈ ఘటనల్లో నలుగురు మృతి చెందగా, సుమారు 90 మందికిపైగా గాయపడ్డారు. ఈ నేపథ్యంలోనే అతడిని పోలీసులు అరెస్టు చేశారు. లద్దాఖ్లో కొంతకాలంగా రాష్ట్ర హోదా కోసం జరుగుతున్న ఆందోళనలు హింసాత్మకంగా మారిన సంగతి తెలిసిందే. కేంద్ర ప్రభుత్వ ప్రత్యక్ష పాలనను అక్కడి ప్రజలు మూడేళ్లుగా నిరసిస్తున్నారు. తమ భూమి, సంస్కృతి, వనరుల పరిరక్షణ కోసం రాజ్యాంగ భద్రత ఉండాలని కోరుతున్నారు. ఇందులో భాగంగానే రాష్ట్ర హోదా కోసం పర్యావరణ ఉద్యమకారుడు సోనమ్ వాంగ్చుక్ రెండువారాలుగా నిరాహార దీక్ష చేస్తున్నారు. లద్దాఖ్ను ఆరో షెడ్యూల్ కింద చేర్చాలని ఆయన డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయంలో కొద్ది రోజులుగా ఆందోళనకారులకు, పోలీసులకు మధ్య జరిగిన ఘర్షణల్లో నలుగురు మృతి చెందారు. పలువురు గాయపడ్డారు. దీంతో ఈ పరిస్థితికి వాంగ్చుక్ రెచ్చగొట్టే వ్యాఖ్యలే కారణమని హోంమంత్రిత్వ శాఖ ఓ ప్రకటనలో పేర్కొంది. అసలు సమస్యను పక్కనపెట్టిన తనను బలిపశువును చేశారని సోనమ్ వాంగ్ చుక్ ఆరోపించారు. ఇది ఎంతమాత్రం తెలివైన నిర్ణయం కాదన్నారు. ఈ నేపథ్యంలో ఆయనను అరెస్టు చేయడం గమనార్హం.

# స్వీట్లు ఎక్కువగా తినడం వల్ల కంటి చూపు దెబ్బతింటుందా?



స్వీట్స్ అంటే ఇష్టపడని వారు ఎవరూ ఉండరు. అయితే, చక్కెర ఎక్కువగా తినడం వల్ల కంటి చూపు దెబ్బతింటుందా? ఈ విషయంపై ఆరోగ్య నిపుణులు ఏం చెబుతున్నారో ఇప్పుడు తెలుసుకుందాం..

చక్కెర ఎక్కువగా తీసుకోవడం వల్ల కంటి ఆరోగ్యానికి హాని కలుగుతుందని పరిశోధనలు సూచిస్తున్నాయి. అధిక చక్కెర వినియోగం మధుమేహానికి దోహదం చేస్తుంది, ఇది రెటీనాలోని చిన్న రక్త నాళాలను ప్రభావితం చేసే తీవ్రమైన కంటి వ్యాధి అయిన డయాబెటిక్ రెటినోపతి ప్రమాదాన్ని పెంచుతుంది.

ఈ స్థితిలో, కంటి చూపు క్రమంగా క్షీణిస్తుంది. ముఖ్యంగా, ఈ సమస్య మధుమేహ రోగులకు మాత్రమే పరిమితం కాదు, అధిక మొత్తంలో చక్కెరను తీసుకునే ఆరోగ్యకరమైన వ్యక్తులు కూడా ప్రమాదంలో పడవచ్చు. దీర్ఘకాలికంగా రక్తంలో చక్కెర స్థాయిలు పెరగడం వల్ల కళ్ళు ఒత్తిడికి గురవుతాయి. దృష్టిపై ప్రభావం చూపుతాయి. అందువల్ల, ఆరోగ్యకరమైన కళ్ళ కోసం చక్కెరను తక్కువగా తీసుకోవడం ముఖ్యం.

**స్వీట్లు కళ్ళకు ఎలా హాని కలిగిస్తాయి?**

శరీరంలో చక్కెర స్థాయిలు పెరిగినప్పుడు, అది నేరుగా రెటీనాను ప్రభావితం చేస్తుంది. అధిక చక్కెర స్థాయిలు రెటీనాలోని చిన్న రక్త నాళాలను బలహీనపరుస్తాయి, దీనివల్ల అవి ఉబ్బుతాయి. కొన్నిసార్లు రక్తం లేదా ద్రవం లీక్ అవుతాయి. ఈ పరిస్థితి చివరికి డయాబెటిక్ రెటినోపతిగా అభివృద్ధి చెందుతుంది, ఇది దృష్టిని ప్రభావితం చేస్తుంది.

క్రమం తప్పకుండా చక్కెర అధికంగా తీసుకోవడం వల్ల రెటీనా తగినంత ఆక్సిజన్ పొందకుండా నిరోధిస్తుంది, ఇది అసాధారణమైన కొత్త రక్త నాళాలు ఏర్పడటానికి దారితీస్తుంది. కళ్ళలో రక్తం గడ్డకట్టడానికి కారణవ-వుతుంది, ఫలితంగా దృష్టి మసకబారుతుంది లేదా అంధత్వం కూడా వస్తుంది. చక్కెర కంటి లెన్స్‌ను కూడా ప్రభావితం చేస్తుంది, ఇది కంటిశుక్లం అభివృద్ధికి దారితీస్తుంది. కాబట్టి, చక్కెర ఎక్కువ తీసుకోవడం మంచిది కాదు.

**ఈ విషయాలను కూడా గుర్తుంచుకోండి**

- తీపి పానీయాలను నివారించండి.
- ఎక్కువ స్వీట్లు తినడానికి బదులుగా, పండ్లు, ఆరోగ్యకరమైన స్నాక్స్ తినండి.
- మీ రక్తంలో చక్కెర స్థాయిని క్రమం తప్పకుండా చెక్ చేసుకోండి.
- కనీసం సంవత్సరానికి ఒకసారి మీ కళ్ళను చెక్ చేయించుకోండి.
- కంటి ఆరోగ్యం కోసం, మీ ఆహారంలో ఆకుపచ్చ కూరగాయలు, ప్రోటీన్ అధికంగా ఉండే ఆహారాన్ని చేర్చుకోండి.
- మీకు దృష్టి మసకబారడం లేదా తేలడం వంటి లక్షణాలు కనిపిస్తే, వెంటనే వైద్యుడిని సంప్రదించండి.

# డయాబెటిస్ ఉన్నవారు ఇడ్లీ-దోస తినకూడదా?



దక్షిణ భారతదేశంలో ఇడ్లీ, దోసెలు చాలా ఫేమస్. ఇవి ఆరోగ్యకరమైన అల్పాహారాలు. వీటిని పులియబెట్టిన పిండితో తయారు చేస్తారు. దాదాపు అందరి ఇళ్లలోనూ ఎక్కువగా ఇడ్లీ, దోసె వంటి టిఫిన్లు చేసుకుని, వాటిని చట్నీ, సాంబార్‌తో ఇష్టంగా తింటారు. ఇడ్లీలు, దోశలు పులియబెట్టిన ఆహారాలు కాబట్టి, ఇవి పేగు ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి సహాయపడతాయి. మలబద్ధకం వంటి సమస్యలను తగ్గిస్తాయి. బియ్యం, మినపప్పు నుండి ప్రోటీన్లు, బి విటమిన్లు, ఫైబర్ వంటి అవసరమైన పోషకాలు లభిస్తాయి.

ఇడ్లీలు తక్కువ కొవ్వుతో ఉండటం వల్ల సులభంగా జీర్ణమవుతాయి, జీర్ణ సమస్యలు ఉన్నవారికి ఇవి చాలా మంచివి. ముఖ్యంగా ఆరోగ్యం మంచిగా లేనప్పుడు ఇడ్లీ తినాలని వైద్యులు కూడా సూచిస్తారు. కానీ, చాలా మంది మధుమేహంతో బాధపడేవారు వీటిని తినడానికి వెనుకాడతారు. కార్బోహైడ్రేట్లు అధికంగా ఉండటం వల్ల ఇడ్లీ, దోసెలు తినకూడదని వారు అనుకుంటారు. అయితే, మధుమేహ వ్యాధిగ్రస్తులు ఇడ్లీ-దోస తినకూడదా? ఈ విషయంపై ఆరోగ్య నిపుణులు ఏం చెబుతున్నారో ఇప్పుడు తెలుసుకుందాం..

ఆరోగ్య నిపుణుల ప్రకారం, డయాబెటిస్ ఉన్నవారు మితంగా ఇడ్లీ, దోసెలు తినవచ్చు, కానీ రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచడానికి కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి.

**తృణధాన్యాలు వాడండి:**

సాధారణ బియ్యానికి బదులుగా జొన్న, రాగి, మిల్లెట్ వంటి తృణధాన్యాలను కలిపి ఇడ్లీ, దోసెలు చేసుకోవడం ద్వారా వాటి గ్లైసెమిక్ ఇండెక్స్ (రక్తంలో చక్కెరను పెంచే రేటు) ను తగ్గించవచ్చు.

**ఫైబర్ జోడించండి:**

ఇడ్లీని సాంబార్ లేదా కూరగాయలతో కలిపి తీసుకోవడం వల్ల ఆహారంలో ఫైబర్ శాతం పెరుగుతుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను స్థిరంగా ఉంచడానికి సహాయపడుతుంది.

మితంగా తినండి:

ఏదైనా ఆహారాన్ని మితంగా తీసుకోవడం చాలా ముఖ్యం. అధిక గ్లైసెమిక్ ఇండెక్స్ ఉన్న ఆహారాలను ఎక్కువగా తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు పెరగవచ్చు.


**పోర్షన్ కంట్రోల్:**

ఒకేసారి ఎక్కువ ఇడ్లీలు, దోసెలు తినడం మానుకోండి. ఒక నిర్దిష్ట సంఖ్యలో మాత్రమే తీసుకోవడం ద్వారా రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి.

**వైద్యుడిని సంప్రదించండి:**

మీ ఆహారంలో ఏవైనా మార్పులు చేసే ముందు లేదా ఏదైనా కొత్త ఆహారం గురించి నిర్ణయం తీసుకునే ముందు మీ వైద్యుడిని లేదా డయాబెటిస్ నిపుణుడిని సంప్రదించడం చాలా ముఖ్యం.

# గుమ్మడికాయే కాదు.. దాని పువ్వు కూడా ఆరోగ్యానికి నిధి



గుమ్మడికాయను చాలా మంది కూర చేసుకుని తింటారు. అయితే, కొందరు గుమ్మడికాయ పూలు కూడా తింటారని మీకు తెలుసా? ఈ గుమ్మడికాయ పువ్వులు ఆరోగ్యానికి నిధి అని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. ఇవి రుచికరంగా కూడా ఉంటాయట. కాబట్టి, గుమ్మడికాయ పువ్వు ఆరోగ్య ప్రయోజనాలు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం..

గుమ్మడికాయ పులు విటమిన్లు ఎ, సి, కాల్షియం, ఇనుముతో సమృద్ధిగా ఉంటాయి. ఇవి అలసట నుండి ఉపశమనం కలిగిస్తుందని, శరీరానికి శక్తిని అందిస్తుందని, రోగనిరోధక శక్తిని పెంచుతుందని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. దీనిని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల అలసట, బలహీనత నుండి ఉపశమనం లభిస్తుందని చెబుతున్నారు.

గుమ్మడికాయ పువ్వులు మలబద్ధకం నుండి ఉపశమనం కలిగిస్తాయి. గుమ్మడికాయలలో ఉండే ఫైబర్ కడుపును తేలికగా ఉంచుతుందని, ఆహారాన్ని సరిగ్గా జీర్ణం చేయడంలో సహాయపడుతుందని నిపుణులు అంటున్నారు. గుమ్మడికాయ పువ్వు విటమిన్ ఎ కి మంచి మూలం అని, దీనిని తీసుకోవడం వల్ల పిల్లలలో కంటి చూపు మెరుగుపడుతుందని, దృష్టి బలపడుతుందని సూచిస్తున్నారు.

గుమ్మడికాయ పువ్వులలోని యాంటీఆక్సిడెంట్, ఔషధ గుణాలు చర్మ చికిత్స చేయడంలో సహాయపడతాయని, ఇది మచ్చలను తగ్గిస్తుందని, చర్మాన్ని ప్రకాశవంతం చేస్తుందని చెబుతున్నారు. ఆయుర్వేదం దీనిని సహజ చర్మ టానిక్‌గా అభివర్ణిస్తుందన్నారు. గుమ్మడికాయ పూల కూర, పిల్లలకు, వృద్ధులకు చాలా ప్రయోజనకరంగా ఉంటుందని, ఈ వంటకాలలోని పోషకాలు బలాన్ని అందిస్తాయని అంటున్నారు. గుమ్మడికాయ పులను తీసుకోవడం వల్ల ఆర్థరైటిస్, కండరాల నొప్పుల నుండి ఉపశమనం లభిస్తుంది. ఇది సహజ నొప్పి నివారిణిగా పనిచేస్తుంది.

ఆయుర్వేదం ప్రకారం, మహిళలు ఎదుర్కొనే అనేక సమస్యలకు గుమ్మడికాయ పువ్వు పరిష్కారం. ఇది రుతుక్రమ సమస్యలను తొలగిస్తుందని, ఎముకలను బలపరుస్తుందని ఆయుర్వేద నిపుణులు అంటున్నారు. ఇందులో ఉండే కాల్షియం, ఇనుము మహిళలకు ముఖ్యంగా ప్రయోజనకరంగా ఉంటుందని చెబుతున్నారు.

# ఆరోగ్యానికి ఏబీసీ



పండ్లు, కూరగాయల జ్యూస్‌లలో పోషకాలు, విటమిన్లు, యాంటి ఆక్సిడెంట్లు పుష్కలంగా లభిస్తాయి. ఆరోగ్యానికి అనేక రకాలుగా మేలు చేస్తాయి. అందుకే.. చాలామంది పండ్ల రసాలను తాగుతుంటారు. వాటన్నిటికన్నా.. 'ఏబీసీ జ్యూస్' మరింత ప్రయోజనం చేకూరుస్తుందని డైటీషియన్లు చెబుతున్నారు.

ఏబీసీ జ్యూస్ అంటే.. ఆపిల్ (ఏ), బీట్‌రూట్ (బీ), క్యారెట్ (సీ).. ఈ మూడింటినీ కలిపి జ్యూస్ చేసుకోవడం. అనేక పోషకాలతో నిండిన ఈ పండ్లు, కూరగాయలు.. ఆరోగ్యానికి భరోసా ఇస్తాయి. వీటిలోని ప్రతి ఒక్కటీ.. దేనికదే ప్రత్యేకమైన ప్రయోజనాలను అందిస్తుంది. ఆపిల్.. విటమిన్ సి, యాంటి ఆక్సిడెంట్లతో నిండి ఉంటుంది. బీట్‌రూట్.. నైట్రేట్స్, ఐరన్‌ను అందిస్తుంది. ఇక క్యారెట్‌లో డైటరీ ఫైబర్, బీటా కెరోటిన్ అధికంగా లభిస్తుంది. ఈ మూడిటినీ కలిపి తీసుకోవడం ద్వారా.. రుచితోపాటు శరీరానికి కావాల్సిన పోషకాలను అందుతాయి.

ఏబీసీ జ్యూస్‌లో ఫైబర్ అధికంగా లభిస్తుంది. ఇది జీర్ణవ్యవస్థ, పేగుల ఆరోగ్యానికి భరోసా ఇస్తుంది. మలబద్ధకం, కడుపు ఉబ్బరం వంటి జీర్ణ సమస్యలను తగ్గిస్తుంది. గట్ బ్యాక్టీరియా, గ్యాస్ట్రిక్ ఆమ్లాల ఉత్పత్తిని ప్రోత్సహిస్తుంది. శరీరం ముఖ్యమైన పోషకాలను గ్రహించడానికి సాయపడుతుంది.

ప్రతిరోజూ ఈ జ్యూస్ తీసుకోవడం వల్ల రోగనిరోధక శక్తి బలపడుతుంది. యాపిల్స్, క్యారెట్లలో విటమిన్ సి అధికంగా లభిస్తుంది. ఇది తెల్ల రక్తకణాల ఉత్పత్తిని, వాటి పనితీరునూ మెరుగుపరుస్తుంది. శరీరాన్ని ఇన్ఫెక్షన్ల నుంచి కాపాడుతుంది. ఇక బీట్‌రూట్‌లోని బీటా కెరోటిన్.. రోగనిరోధక కణాలను దెబ్బతీసే ఫ్రీరాడికల్స్‌ను తొలగిస్తుంది.

తక్కువ కేలరీలు, అధిక పోషకాలు, ఫైబర్ ఉండటం వల్ల.. బరువు తగ్గాలనుకునే వారికి ఈ ఏబీసీ జ్యూస్ దివ్యౌషధమే! ఇది ఆకలి, జీవక్రియను నియంత్రించడంలో సాయపడుతుంది.

ఆరోగ్యంతోపాటు అందాన్ని కాపాడుకోవాలన్నా.. ఏబీసీ జ్యూస్ తాగాల్సిందే! యాపిల్స్, క్యారెట్లలో విటమిన్ సి, ఎ అధికంగా లభిస్తాయి. ఇవి కొల్లాజెన్ ఉత్పత్తిని ప్రోత్సహించి, చర్మంపై ముడతలను నివారిస్తాయి. అకాల వృద్ధాప్యాన్ని అరికడతాయి. బీట్‌రూట్‌లో ఉండే బీటాలైన్లు.. పర్యావరణ కాలుష్యం వల్ల కలిగే ఆక్సిడేటివ్ స్ట్రెస్ నుంచి చర్మ కణాలను రక్షిస్తాయి.

# వెల్లుల్లి తొక్క వల్ల ఇన్ని లాభాలా..?



ఈ సృష్టిలో పనికి రానిదంటూ ఏమి లేదు. అరటి తొక్క, నారింజ తొక్క, బత్తాయి తొక్కలోనే కాదు.. వెల్లుల్లి తొక్కలో సైతం భారీగా పోషకాలున్నాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. వెల్లుల్లితోపాటు వాటి తొక్కలో సైతం అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని పేర్కొంటున్నారు. అంతేకాదు.. వెల్లుల్లి తొక్కను ఆహార రుచిని పెంచడానికి ఉపయోగించవచ్చని వివరిస్తున్నారు.

ఈ తొక్కల్లో యాంటీ బాక్టీరియల్, యాంటీ ఫంగల్, యాంటీ వైరల్ లక్షణాలు సమృద్ధిగా ఉంటాయి.

ఈ తొక్కను సూప్‌లు, కూరల్లో వేసుకోవచ్చు. ఇది ఆహారంలో పోషక విలువలను పెంచుతుంది.

వెల్లుల్లి తొక్కలు ఉబ్బసం, పాదాల వాపును తగ్గించడంలో సహాయపడతాయి.

ఆస్తమా రోగులు వీటిని తీసుకంటే.. ఆ అనారోగ్య సమస్య నుంచి త్వరగా ఉపశమనం పొందవచ్చు. (వెల్లుల్లి తొక్కలను మెత్తగా రుబ్బి.. ఉదయం సాయంత్రం తేనేతో కలిపి తీసుకుంటే మంచి ఫలితం ఉంటుంది)

తామర, దురద తదితర చర్మ సమస్యలతో బాధపడే వారికి ఈ తొక్కలతో ప్రయోజనం పొందవచ్చు. (వెల్లుల్లి తొక్కలను నీటిలో కొన్ని గంటల పాటు నానబెట్టి.. ఆ నీటిని చర్మ వ్యాధులు ఉన్న ప్రాంతంలో శుభ్రం చేయాలి. అలా పలుమార్లు చేయడం వల్ల చర్మ సమస్యలు దూరమవుతాయి.)

పాదాల వాపు, నొప్పి నుంచి ఉపశమనం కలిగిస్తుంది. (వెల్లుల్లి తొక్కలను నీటిలో మరిగించాలి. కొద్దిగా చల్లారిన తర్వాత అంటే.. గోరు వెచ్చని నీటిలో మీ పాదాలను కొద్ది సేపు అందులో నానబెట్టాలి. దీంతో పాదాల వాపు సమస్య తగ్గుతుంది.)

జుట్టు సమస్యలను సైతం తగ్గిస్తుంది. (వెల్లుల్లి తొక్కలను నీటిలో మరిగించాలి. అనంతరం అవి చల్లబడిన తర్వాత జుట్టుకు అప్లై చేయాలి. లేకుంటే వాటిని మెత్తని పేస్టుగా చేసి.. జుట్టుకు అప్లై చేసుకోవచ్చు. ఆ తర్వాత షాంపుతో తలను శుభ్రం చేసుకోవాలి. తరచూ ఇలా చేయడం వల్ల చుండ్రు, దురద నుంచి సైతం ఉపశమనం లభిస్తుంది.)

ఈ వెల్లుల్లి తొక్కలను సూప్‌లు, మసాలా దినుసుల్లో వినియోగిస్తే.. అరోగ్యానికి మంచిది.

# సూపర్ ఓవర్‌లో భారత్ విజయం

## నిస్సనక సెంచరీ వృథా
## అదరగొట్టిన అభిషేక్

దుబాయ్: ఆసియాకప్‌లో భారత్, శ్రీలంక సూపర్-4 పోరు అభిమానులను కట్టిపడేసింది. టీ20 మజాను అందిస్తూ ఆఖరి వరకు గెలుపు దోబూచులాడిన పోరులో టీమ్‌ఇండియాదే పైచేయి అయ్యింది. నిర్ణీత ఓవర్లలో ఇరు జట్ల స్కోర్లు(202/5) సమం కావడంతో విజేతను నిర్ణయించేందుకు జరిగిన సూపర్ ఓవర్‌లో భారత్..అద్భుత విజయం సాధించింది. మొదట లంక నాలుగు బంతుల్లో రెండు వికెట్లు(కుశాల్, శనక)కోల్పోయిన రెండు పరుగులే చేసింది. ఛేదనలో టీమ్‌ఇండియా తొలి బంతికే విజయాన్నందుకుంది. అంతకుముందు భారత్ 20 ఓవర్లలో 202/5 స్కోరు చేసింది.

ఓపెనర్ అభిషేక్‌శర్మ(31 బంతుల్లో 61, 8ఫోర్లు, 2సిక్సులు) అర్ధసెంచరీకి తోడు తిలక్‌వర్మ(49 నాటౌట్), శాంసన్(39) రాణించారు. అసలంక, శనక ఒక్కో వికెట్ తీశారు. లక్ష్యఛేదనలో లంక 20 ఓవర్లలో 202/5 స్కోరు దగ్గర ఆగిపోయింది. ఓపెనర్ పతుమ్ నిస్సనక(58 బంతుల్లో 107, 7ఫోర్లు, 6 సిక్సులు) ధనాధన్ సెంచరీతో దుమ్మురేపాడు. నిస్సనకకు తోడు కుశాల్ పెరెరా(58) అర్ధసెంచరీతో ఆకట్టుకున్నాడు. హార్దిక్, అర్ష్‌దీప్, కుల్దీప్, రానా ఒక్కో వికెట్ తీశారు.




**అభిషేక్ అదుర్స్:**

టీమ్‌ఇండియా యువ ఓపెనర్ అభిషేక్‌శర్మ..ఆసియాకప్‌లో సూపర్‌ఫామ్ కొనసాగిస్తున్నాడు. టాస్ గెలిచిన లంక..భారత్‌ను బ్యాటింగ్‌కు ఆహ్వానించింది. టోర్నీలో ఫామ్‌లేమితో ఇబ్బంది పడుతున్న వైస్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్(4) మరోమారు నిరాశపరిచాడు. తీక్షణ రెండో ఓవర్‌లో షాట్ ఆడబోయిన గిల్..నేరుగా అతనికే క్యాచ్ ఇచ్చి తొలి వికెట్‌గా వెనుదిరిగాడు. తుషారను లక్ష్యంగా చేసుకుంటూ మూడో ఓవర్‌లో వరుస బౌండరీలు కొట్టిన అభిషేక్..ఐదో ఓవర్‌లో చమీరాకు చుక్కలు చూపించాడు. కండ్లు చెదిరే సిక్స్‌తో మొదలుపెట్టి రెండు ఫోర్లతో దుమ్మురేపడంతో 15 పరుగులు వచ్చిపడ్డాయి. అదే దూకుడు తుషారపై కొనసాగిస్తూ రెండు ఫోర్లతో 22 బంతుల్లోనే అర్ధసెంచరీ మార్క్ అందుకున్నాడు. పవర్‌ప్లే ముగిసే సరికి భారత్ వికెట్ నష్టానికి 71 పరుగులు చేసింది. మరోవైపు కెప్టెన్ సూర్యకుమార్(12) తన పేలవ ఫామ్‌ను కొనసాగించాడు.



హసరంగా బౌలింగ్‌లో స్వీప్‌షాట్ ఆడబోయిన సూర్య..ఎల్బీడబ్ల్యూగా ఔటయ్యాడు. ఓవైపు సహచరులు నిష్క్రమిస్తున్నా..తన జోరు తగ్గించని అభిషేక్.. అసలంక 8వ ఓవర్‌లో మెండిస్‌కు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. ఐదో నంబర్‌లో బ్యాటింగ్‌కు వచ్చిన శాంసన్..తిలక్‌వర్మకు జతకలిశాడు. పది ఓవర్లకు 100/3 స్కోరు చేసిన టీమ్‌ఇండియా వీరిద్దరి బ్యాటింగ్‌తో స్కోరుబోర్డు ఊపందుకుంది. ముఖ్యంగా శాంసన్ తనదైన శైలిలో బ్యాటు ఝులిపించాడు. కుదురుకున్న సమయంలో శనక..శాంసన్‌ను ఔట్ చేయడం ద్వారా ఈ జోడీని విడగొట్టాడు. దీంతో నాలుగో వికెట్‌కు 66 పరుగుల భాగస్వామ్యానికి బ్రేక్ పడింది. ఆ తర్వాత వచ్చిన హార్దిక్‌పాండ్యా(2) శాంసన్‌ను అనుసరించాడు. ఆఖర్లో అక్షర్‌పటేల్(21 నాటౌట్)తో కలిసి తిలక్‌వర్మ సాధికారిక ఇన్నింగ్స్ ఆడాడు. ఇన్నింగ్స్ ఆఖరి బంతికి అక్షర్ సిక్స్ కొట్టడం ద్వారా భారత్ 200 పరుగుల మార్క్ అందుకుంది.

**నిస్సనక, పెరెరా దంచుడు**

లక్ష్యఛేదనలో లంకకు ఓపెనర్ కుశాల్ మెండిస్(0) రూపంలో ఎదురుదెబ్బ తగిలింది. ఆ తర్వాత పతుమ్ నిస్సనక, కుశాల్ పెరెరా ఇన్నింగ్స్ నిర్మించారు. రానా మూడో ఓవర్‌లో నిస్సనక, పెరెరా చెరో బౌండరీతో దంచుడుకు శ్రీకారం చుట్టారు. ఆ తర్వాత అర్ష్‌దీప్‌ను నిస్సనక ఓ ఫోర్, సిక్స్‌తో అరుసుకోగా, ఈసారి తన వంతూ అంటూ పెరెరా కూడా చెలరేగడంతో పవర్ ప్లే పూర్తయ్యే సరికి లంక 72/1 స్కోరు చేసింది. వీరిద్దరిని విడదీసేందుకు కెప్టెన్ సూర్య ఎన్ని రకాలుగా ప్రయత్నించినా లాభం లేకపోయింది. ఈ క్రమంలో 25 బంతుల్లో అర్ధసెంచరీ పూర్తి చేసుకున్న నిస్సనక ఏ దశలోనూ వెనుకకు తగ్గలేదు. ప్రమాదకరంగా మారుతున్న ఈ జోడీని వరుణ్ 13వ ఓవర్‌లో విడదీయడంతో రెండో వికెట్‌కు 127 పరుగుల భారీ భాగస్వామ్యానికి బ్రేక్ పడింది. నిస్సనక 52 బంతుల్లో టీ20ల్లో తొలి సెంచరీ ఖాతాలో వేసుకున్నాడు. రానా వేసిన చివరి ఓవర్‌లో 12 పరుగులు అవసరమైన దశలో వికెట్ కోల్పోయి 11 రన్స్‌కు పరిమితమైంది.

**సంక్షిప్త స్కోర్లు**

భారత్: 20 ఓవర్లలో 202/5(అభిషేక్ 61, తిలక్ 49 నాటౌట్, అసలంక 1/18, శనక 1/23),

శ్రీలంక: 20 ఓవర్లలో 202/5(నిస్సనక 107, కుశాల్ పెరెరా 58, హార్దిక్ 1/7, కుల్దీప్ 1/31)

# టీమిండియా టెస్ట్ టీమ్ నుంచి కరుణ్ నాయర్ ఔట్..



వెస్టిండీస్‌తో సొంతగడ్డపై జరిగే టెస్ట్ సిరీస్‌కు ఎంపిక చేసిన భారత జట్టులో వెటరన్ బ్యాటర్ కరుణ్ నాయర్‌కు చోటు దక్కలేదు. 8 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత భారత జట్టులోకి వచ్చిన కరుణ్ నాయర్.. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోలేకపోయాడు. ఇంగ్లండ్ పర్యటనలో నాలుగు టెస్ట్‌ల్లో ఒకే ఒక్క హాఫ్ సెంచరీ నమోదు చేశాడు. దాంతో అతనిపై వేటు పడింది. తాజాగా తన వేటుపై స్పందించిన కరుణ్ నాయర్ నిరాశ వ్యక్తం చేశాడు. తనను ఎందుకు తప్పించారో తెలియదని, సెలెక్టర్లనే అడగాలని తెలిపాడు.'నాకు ఏం చెప్పాలో తెలియడం లేదు. మాటలు రావడం లేదు. దీని గురించి మీరు సెలెక్టర్లనే అడగాలి. ఇంగ్లండ్‌తో ఆఖరి టెస్ట్‌లో నేను 50 పరుగులు చేశాను. తొలి ఇన్నింగ్స్‌లో నేనే టాప్ స్కోరర్‌గా నిలిచాను. జట్టుకు నా వంతు సహాయ సహకారాన్ని అందించాను. ముఖ్యంగా ఆ మ్యాచ్‌లో మేం విజయం సాధించాం. కానీ సెలెక్టర్లు ఈ విషయాన్ని పట్టించుకోలేదు. నాకు జట్టులో స్థానం ఉంటుందని భావించాను.ప్రస్తుతానికి నేను చేయగలిగేది కూడా ఏమీ లేదు. నేను మరింత కష్టపడాలి. నా కెరీర్ గురించి నేను చాలా క్లారిటీతో ఉన్నాను. నా సాయశక్తులా ప్రయత్నించాను. కానీ సెలెక్టర్లు నిర్ణయం తీసుకున్నారు. వారి నిర్ణయాన్ని గౌరవించాలి. ఇప్పుడు నేను రంజీ ట్రోఫీ కోసం సిద్ధమవుతున్నాను.'అని కరుణ్ నాయర్ చెప్పుకొచ్చాడు.ఇంగ్లండ్ పర్యటనలో తాము ఆశించిన రీతిలో రాణించకపోవడంతోనే కరుణ్ నాయర్‌పై వేటు వేసామని భారత చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ వివరణ ఇచ్చాడు. జట్టు ప్రకటన అనంతరం మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు ఓపికగా సమాధానాలు ఇచ్చాడు. 'ఇంగ్లండ్ పర్యటనలో కరుణ్ నాయర్ నుంచి మేం మరింత నిలకడైన ప్రదర్శనను ఆశించాం. ఒక్క ఇన్నింగ్స్ గురించి మాట్లాడటం సరికాదు. ప్రస్తుతం సమయంలో పడిక్కల్ కాస్త మెరుగైన ప్రదర్శన ఇవ్వగలడని మేం భావిస్తున్నాం. మేం అందరికీ 15-20 టెస్ట్ మ్యాచ్‌లు ఆడే అవకాశం ఇవ్వలేం.'అని గవాస్కర్ సమాధానమిచ్చాడు. అక్టోబర్ 2 నుంచి అహ్మదాబాద్ వేదికగా భారత్, వెస్టిండీస్ మధ్య తొలి టెస్ట్ ప్రారంభం కానుంది.

**వెస్టిండీస్‌తో టెస్ట్ సిరీస్‌కు ఎంపికైన భారత జట్టు..**

శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రవీంద్ర జడేజా(వైస్ కెప్టెన్), యశస్వి జైస్వాల్,కేఎల్ రాహుల్, దేవదత్ పడిక్కల్, ధ్రువ్ జురెల్(వికెట్ కీపర్), వాషింగ్టన్ సుందర్, జస్‌ప్రీత్ బుమ్రా, అక్షర్ పటేల్, నితీష్ కుమార్ రెడ్డి, మహ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ, కుల్దీప్ యాదవ్, ఎన్. జగదీశన్ (వికెట్ కీపర్), సాయి సుదర్శన్.






# ముంబై ఇండియన్స్‌లోకి సునీల్ గవాస్కర్..?

సునీల్ గవాస్కర్.. ఐపీఎల్‌లో ముంబై ఇండియన్స్ జట్టుకు ఆడాలనుకుంటున్నాడు. ఈ విషయాన్ని ఆయనే స్వయంగా వెల్లడించాడు. తనను ముంబై ఇండియన్స్ జట్టులోకి తీసుకోవాలని ఆ జట్టు కెప్టెన్ హార్దిక్ పాండ్యాను కోరినట్లు తెలిపాడు. ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. ఆసియా కప్ 2025 టోర్నీలో టీమిండియా దుమ్మురేపుతోంది. వరుసగా ఐదు మ్యాచ్‌ల్లో గెలిచి ఫైనల్ బెర్త్‌ను ఖరారు చేసుకుంది. గత బుధవారం బంగ్లాదేశ్‌తో జరిగిన సూపర్-4 మ్యాచ్‌లోనూ టీమిండియా ఘన విజయం సాధించింది. ఈ గెలుపుతోనే ఫైనల్‌కు దూసుకెళ్లింది. ఆసియా కప్ టోర్నీకి సునీల్ గవాస్కర్ కామెంటేటర్‌గా వ్యవహరిస్తున్నాడు. బంగ్లాదేశ్‌తో మ్యాచ్ అనంతరం సునీల్ గవాస్కర్.. హార్దిక్ పాండ్యా సుదీర్ఘంగా మాట్లాడాడు. ఈ సంభాషణ గురించి అధికారిక బ్రాడ్‌కాస్టర్ సోనీ స్పోర్ట్స్ నెట్‌వర్క్ హోస్ట్ ప్రశ్నించాడు.హార్దిక్ పాండ్యాతో ఏం మాట్లాడారని వివరణ కోరాడు. ఇందుకు సునీల్ గవాస్కర్ తనదైన శైలిలో సమాధానమిచ్చి నవ్వులు పూయించాడు. ముంబై ఇండియన్స్ కెప్టెప్ అయిన హార్దిక్ పాండ్యాను ఐపీఎల్‌లో తనను పరిగణలోకి తీసుకోవాలని కోరానని చెప్పాడు. దాంతో హోస్ట్ పగలబడి నవ్వాడు. ఈ వీడియోపై నెటిజన్లు తమదైన శైలిలో కామెంట్ చేస్తున్నారు. ఎటకారంలో గవాస్కర్‌ను మించినోడు లేడని కామెంట్ చేస్తున్నారు. తన కెరీర్‌లో 125 టెస్టులు ఆడిన గవాస్కర్ 10122 పరుగులు చేశాడు. ఇందులో 34 శతకాలు ఉన్నాయి. 108 వన్డేల్లో 3092 పరుగులతో రాణించాడు. 1983 ప్రపంచకప్ గెలిచిన భారత జట్టులో సునీల్ గవాస్కర్ ఒక సభ్యుడు. అతని సారథ్యంలో టీమిండియా వరల్డ్ ఛాంపియన్‌షిప్ టైటిల్ గెలిచింది.మరోవైపు ముంబై ఇండియన్స్‌తోనే తన ఐపీఎల్ కెరీర్ ప్రారంభించిన హార్దిక్ పాండ్యా 2021 వరకు ఆ జట్టుకే ఆడాడు. ఐపీఎల్ 2022 మెగా వేలానికి ముందు అతను గుజరాత్ టైటాన్స్‌కు వెళ్లి ఆ జట్టు సారథ్యం బాధ్యతలు చేపట్టాడు. అరంగేట్ర సీజన్‌లోనే టైటిల్ అందించిన హార్దిక్ పాండ్యా.. ఆ మరుసటి ఏడాది రన్నరప్ టైటిల్ అందుకున్నాడు. ఐపీఎల్ 2024 సీజన్‌కు ముందు క్యాష్ డీల్ ట్రేడింగ్ ద్వారా ముంబై ఇండియన్స్ జట్టులోకి వచ్చి సారథ్య బాధ్యతలు చేపట్టాడు. అయితే ఐపీఎల్ 2020 నుంచి ముంబై ఇండియన్స్ ఒక్క టైటిల్ కూడా గెలవలేదు.

# భారత్‌ను ఓడించడం పాకిస్థాన్‌కు చాలా కష్టం

**పాకిస్థాన్ జట్టు మాజీ పేసర్ షోయబ్ అక్తర్**



ఆసియా కప్ 2025 టోర్నీలో మరోసారి భారత్, పాకిస్థాన్ జట్లు తలపడున్నాయి. ఇరు జట్లు ఫైనల్ బెర్త్‌ను ఖరారు చేసుకున్నాయి. ఆదివారం జరిగే ఫైనల్లో అమీతుమీ తేల్చుకోనున్నాయి. ఈ టోర్నీలో ఇప్పటికే దాయాదీ దేశాలు రెండు సార్లు తలపడ్డాయి. అయితే ఈ రెండు మ్యాచ్‌ల్లోనూ పాకిస్థాన్‌ను భారత్ చిత్తు చేసింది. తొలి మ్యాచ్‌లో 7 వికెట్ల తేడాతో గెలిచిన భారత్.. రెండో మ్యాచ్‌లో 6 వికెట్ల తేడాతో ఓడించింది. ముచ్చటగా మూడోసారి భారత్, పాక్‌లు ఫైనల్లో తలపడుతున్నాయి.ఆసియా కప్ చరిత్రలోనే భారత్, పాక్‌లు ఫైనల్లో తలపడటం ఇదే తొలిసారి. దాంతో ఈ మ్యాచ్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. మరోవైపు ఫైనల్లో భారత్‌ను ఓడిస్తామని పాకిస్థాన్ ఆటగాళ్లు సవాల్ విసిరారు. దాంతో ఈ మ్యాచ్‌పై మరింత హైప్ క్రియేట్ అయ్యింది.హ్యాట్రిక్ విజయంపై కన్నేసిన భారత్‌ను ఓడించడం పాకిస్థాన్‌కు చాలా కష్టమని ఆ జట్టు మాజీ పేసర్ షోయబ్ అక్తర్ అన్నాడు. అయితే టీమిండియా ఓపెనర్ అభిషేక్ శర్మను త్వరగా ఔట్ చేస్తే భారత్‌ను ఓడించవచ్చని పాక్ ఆటగాళ్లకు సూచించాడు. 'భారత్‌తో మ్యాచ్ అనగానే ఒత్తిడికి గురయ్యే మైండ్‌సెట్ నుంచి పాకిస్థాన్ ఆటగాళ్లు బయటకు రావాలి. బంగ్లాదేశ్‌పై ఎలా ఆడారో అలాగే భారత్‌ను ఓడించాలి. మొత్తం 20 ఓవర్లూ బౌలింగ్ చేయకుండా.. 10 వికెట్లు తీసేందుకు ప్రయత్నించాలి.ముఖ్యంగా అభిషేక్ శర్మను తొలి మూడు ఓవర్లలోనే ఔట్ చేయాలి. అప్పుడే భారత్‌పై ఒత్తిడి పెట్టవచ్చు. భారత్‌కు ఇప్పటి వరకు వచ్చిన ఆరంభాలన్నీ అభిషేక్ శర్మ అందించినవే. అభిషేక్ శర్మను ఔట్ చేయకపోతే మాత్రం పాకిస్థాన్ గెలవడం కష్టం. అభిషేక్ తప్పిదం చేయడం కూడా చాలా తక్కువ. కాబట్టి అతనిపై అటాకింగ్ బౌలింగ్ చేయాలి. అప్పుడే మిగతా భారత్ బ్యాటర్లు ఆచితూచి ఆడేందుకు ప్రయత్నిస్తారు. పరుగుల కోసం కష్టపడుతారు. అయితే భారత్ తమ అత్యుత్తమ ప్రదర్శన కనబరుస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు. అక్కడ హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ ఉన్నాడు. పాక్‌పై టాప్ క్లాస్ ఆటను ఆడాలని భారత్‌కు చెబుతాడు. చెత్త జట్టుతో దిగినా.. నాసికరంగా ఆడినా.. పాక్ ఫైనల్ చేరుకుంది. తుదిపోరులో మాత్రం దూకుడుగా ఆడేందుకు ప్రయత్నిస్తారని భావిస్తున్నా.'అని షోయబ్ అక్తర్ చెప్పుకొచ్చాడు.

# భారత్‌ను రెచ్చగొట్టేందుకు ఆ సైగలు చేయలేదు

**పాకిస్థాన్ పేసర్ హారీస్ రౌఫ్**




అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్(ఐసీసీ) ముందు పాకిస్థాన్ పేసర్ హారీస్ రౌఫ్ ఎలాంటి పశ్చాత్తాపం వ్యక్తం చేయలేదు. తాను ఎలాంటి తప్పిదం చేయలేదని గట్టిగా వాదించినట్లు తెలుస్తోంది. ఆసియా కప్ 2025 టోర్నీలో భాగంగా భారత్‌తో జరిగిన మ్యాచ్‌లో హారీస్ రౌఫ్ వివాదాస్పద సంజ్ఞలు చేసిన సంగతి తెలిసిందే. భారత్‌కు చెందిన జెట్ ఫ్లైట్స్‌ను కూల్చేశామని ప్రేక్షకులకు తెలియజేస్తూ .. 6-0 అనే సంజ్ఞలు చేశాడు.పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో భారత సాయుధ బలగాలు ఆపరేషన్ సింధూర్ పేరిట పాకిస్థాన్‌లోని ఉగ్రవాద శిభిరాలపై దాడులు జరిపిన సంగతి తెలిసిందే. అయితే ఈ దాడుల సమయంలో భారత్‌కు చెందిన 6 రాఫెల్ యుద్ద విమానాలను కూల్చినట్లు పాకిస్థాన్ అబద్దపు ప్రకటన చేసింది. ఇందుకు సంబంధించిన ఆధారాలను ఇప్పటి వరకు ప్రపంచానికి చూపించలేదు. కానీ భారత్‌పై తామే యుద్ధం గెలిచామని సంబరాలు చేసుకుంది. భారత్‌తో మ్యాచ్‌లోనూ ఇదే విషయాన్ని తెలియజేస్తూ హారీస్ రౌఫ్ 6-0 సంజ్ఞలు చేశాడు. అంతేకాకుండా కవ్వింపులకు పాల్పడుతూ భారత్ ఆటగాళ్లతో వాగ్వాదానికి దిగాడు.అయితే హారీస్ రౌఫ్ తీరుపై సర్వత్రా విమర్శలు వ్యక్తమయ్యాయి. ముఖ్యంగా భారత అభిమానులు అతన్ని సోషల్ మీడియా వేదికగా ఏకీపారేసారు. అతనిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలోనే అతన్ని ఐసీసీ వివరణ కోరగా.. తాను భారత్‌ను ఉద్దేశించి ఆ సంజ్ఞలు చేయలేదని వాదించినట్లు సమాచారం. హాఫ్ సెంచరీ అనంతరం గన్ ఎక్కుపెట్టి సంబరాలు చేసుకున్న పాకిస్థాన్ ఓపెనర్ సహిబ్‌జాద్ ఫర్హాన్ సైతం.. ఇదే అభిప్రాయం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. తన సంబరాల వెనుక ఎలాంటి రాజకీయపరమైన చర్య లేదని, గతంలో ధోనీ, కోహ్లీ కూడా ఇలా సంబరాలు చేసుకున్నారని ఫర్హాన్ ఐసీసీకి వివరణ ఇచ్చినట్లు సమాచారం. అయితే ఈ ఇద్దరి మ్యాచ్ ఫీజులో ఐసీసీ కోత విధించే అవకాశం ఉంది. త్వరలోనే ఇందుకు సంబంధించిన అధికారిక ప్రకటన చేయనుంది. క్రికెట్ మ్యాచ్‌లో రాజకీయపరమైన విషయాలను ప్రస్తావించడం, సంజ్ఞలు చేయడం రూల్స్‌కు విరుద్ధం. ఇక పాక్‌పై విజయాన్ని భారత సాయుధ బలగాలకు అంకితం చేసిన సూర్యకుమార్ యాదవ్‌ను కూడా ఐసీసీ మందలించింది. భవిష్యత్తులో ఇలాంటి ప్రకటనలు చేయవద్దని, కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించింది.

# 9 ఫోర్లు, 12 సిక్సర్లతో వైభవ్ సంభవం




టీమిండియా అండర్ 19 ఆటగాడు వైభవ్ సూర్యవంశీ తన తొలి ఆస్ట్రేలియా వైట్-బాల్ సిరీస్‌లో 124 పరుగులు చేసి అదరగొట్టాడు. ఇంగ్లాండ్ పర్యటనలో తన ప్రతాపం చూపించిన వైభవ్.. ఇప్పుడుమరోసారి తన బ్యాట్‌తో రుచి చూపించాడు. ఆస్ట్రేలియాలో జరిగిన మూడు మ్యాచ్‌ల అండర్-19 వన్డే సిరీస్‌లో వైభవ్ సూర్యవంశీ 110 బంతులు ఎదుర్కొని 41.33 సగటు, 112.72 స్ట్రైక్ రేట్‌తో కేవలం 124 పరుగులు చేశాడు. ఈ ఇన్నింగ్స్‌లలో అతడి బ్యాట్ నుంచి 9 సిక్సర్లు, 12 ఫోర్లు వచ్చాయి. ఇంకో మ్యాచ్ మిగిలి ఉండగానే భారత్ అండర్-19 జట్టు సిరీస్ గెలుచుకుంది. సెప్టెంబర్ 24న బ్రిస్బేన్‌లోని ఇయాన్ హీలీ ఓవల్‌లో జరిగిన రెండవ యూత్ వన్డేలో భారత అండర్ 19 జట్టు ఆస్ట్రేలియా అండర్ 19 జట్టును 51 పరుగుల తేడాతో ఓడించింది. ముందుగా బ్యాటింగ్ చేసిన టీమిండియా జట్టుకు వైభవ్ సూర్యవంశీ (68 బంతుల్లో 70), విహాన్ మల్హోత్రా (74 బంతుల్లో 70), అభిజ్ఞాన్ కుందు (64 బంతుల్లో 71) అద్భుతంగా బ్యాటింగ్ చేయడంతో 49.4 ఓవర్లలో 300 పరుగులకు ఆలౌటైంది. దీనికి సమాధానంగా ఆస్ట్రేలియా 47.2 ఓవర్లలో 249 పరుగులకు ఆలౌట్ అయింది. కెప్టెన్ ఆయుష్ మాత్రే(3/27, 4 ఓవర్లు) మూడు వికెట్లు పడగొట్టి కీలక పాత్ర పోషించాడు. మరోవైపు కనిష్క్ చౌహాన్ పది ఓవర్లలో రెండు వికెట్లు (2/50) తీసుకున్నాడు. ఆయుష్ మాత్రే రెండు బంతుల్లోనే డకౌట్ అయి పెవిలియన్‌కు చేరడంతో భారత్‌కు గొప్ప ఆరంభం లభించలేదు. ఆ తర్వాత విహాన్ మల్హోత్రా, వైభవ్ సూర్యవంశీతో కలిసి 111 బంతుల్లో రెండో వికెట్‌కు 117 పరుగులు జోడించారు. సూర్యవంశీ 54 బంతుల్లో తన అర్ధ సెంచరీని పూర్తి చేశాడు. తన మైలురాయిని చేరుకున్న తర్వాత గేర్ మార్చి.. మొత్తంగా 68 బంతుల్లో 70 పరుగులు చేసి అవుట్ అయ్యాడు. అతడు అవుట్ అనంతరం విహాన్ మల్హోత్రా, అభిజ్ఞాన్ కుందు భారత్ 300 పరుగులు చేయడంలో సహాయపడ్డారు.



# వెంకీ సినిమా కోసం త్రివిక్రమ్ కొత్త టీమ్

'సంక్రాంతికి వస్తున్నాం' చిత్రంతో బ్లాక్ బస్టర్ అందుకున్న నటుడు విక్టరీ వెంకటేశ్ ప్రస్తుతం త్రివిక్రమ్ శ్రీనివాస్‌తో సినిమా చేయబోతున్న విషయం తెలిసిందే. ఇటీవలే ఈ సినిమా పూజ కార్యక్రమాలు పూర్తి చేసుకున్న చిత్రయూనిట్ అక్టోబర్‌లో రెగ్యూలర్ షూటింగ్ ప్రారంభించనుంది. ఈ చిత్రాన్ని హారిక అండ్ హాసిని క్రియేషన్స్ పతాకంపై ఎస్.రాధాకృష్ణ నిర్మించనున్నట్లు తెలుస్తోంది. వెంకీ 77 అనే వర్కింగ్ -టైటిల్‌తో ఈ ప్రాజెక్ట్ రాబోతుంది. అయితే ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి తాజాగా ఒక విషయం వైరల్‌గా మారింది. ఈ సినిమా కోసం త్రివిక్రమ్ తన టీమ్ మొత్తాన్ని మార్చినట్లు- తెలుస్తుంది. కొత్తవారిని ఈ సినిమా కోసం తీసుకున్నట్లు- ఫిల్మ్ నగర్‌లో టాక్ నడుస్తుంది. అయితే ఇది ఎంతవరకు నిజం అనేది తెలియాల్సి ఉంది. వెంకటేశ్ నటించిన నువ్వు నాకు నచ్చావ్, మల్లీశ్వరి చిత్రాలకు త్రివిక్రమ్ మాటలు రాశారు. దర్శకుడయ్యాక ఆయన వెంకీతో సినిమా చేస్తారని అందరూ భావించారు. కానీ ఎందుకో ఆ కాంబినేషన్ సెట్ కాలేదు. అయితే.. ఎట్టకేలకు వెంకీ, త్రివిక్రమ్‌ల కాంబినేషన్ సెట్ అవ్వడంతో అభిమానులు ఈ సినిమా కోసం ఆతృతగా ఎదురుచూస్తున్నారు.




# ఓజీ తొలిరోజు 154 కోట్ల కలెక్షన్

సినీ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూసిన 'ఓజీ' విడుదలైంది. ఫ్యాన్స్ ఆశించినట్టే హిట్ టాక్ సొంతం చేసుకుంది. ఫస్ట్ డే కలెక్షన్స్ ఎంత వసూలు చేసిందన్న ప్రశ్నకు చిత్ర బృందం తాజాగా సమాధానమిచ్చింది. ప్రపంచవ్యాప్తంగా తొలి రోజు రూ. 154కోట్లకుపైగా వసూలు చేసిందని నిర్మాణ సంస్థ డీవీవీ ఎంటర్-టైన్‌మెంట్ సోషల్ మీడియా వేదికగా ప్రకటించింది. ఈ మేరకు పవర్‌ఫుల్ పోస్టర్ పంచుకుంటూ 'ఇది పవన్ కల్యాణ్ సినిమా. చరిత్రను ఓజీ చెరిపేసింది' అని క్యాప్షన్ పెట్టింది.

# ఓజీ విజయం..సుజిత్ త్యాగాలకు నిదర్శనం

'ఓజీ' సినిమా విజయం ఆ దర్శకుడు చేసిన త్యాగాలకు నిదర్శనమని నటి శ్రియా రెడ్డి అన్నారు. పవన్ కల్యాణ్ హీరోగా సుజీత్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ గ్యాంగ్‌స్టర్ మూవీలో గీతగా శ్రియారెడ్డి పవర్‌ఫుల్ పాత్రలో కనిపించారు. తాజాగా ఆమె సుజీత్‌పై ప్రశంసలు కురిపిస్తూ ఓ పోస్ట్ పెట్టారు. సుజీత్ రాసిన పాత్ర తెరపై మరోసారి అద్భుతం సృష్టించింది. 'ఓజీ'లాంటి సినిమాను అంగీకరించడానికి అంత పెద్ద ప్రాజెక్ట్‌లో గుర్తింపు తెచ్చుకోవడానికి ఆత్మవిశ్వాసం ఉన్న దర్శకుడు అవసరం. సుజీత్ అలాంటి దర్శకుడే. ఈ పాత్రకు నన్ను ఎంపిక చేసినందుకు ధన్యవాదాలు. ఉన్నతంగా ఆలోచించినప్పుడు ఇలాంటి అద్భుతాలు జరుగుతాయి. నేను చూసిన గొప్ప వ్యక్తుల్లో మీరూ ఒకరు. ఈ విజయానికి పూర్తి అర్హులు. మీ కృషి, విశ్వాసం, మీరు చేసిన త్యాగాలు అన్నీ ఈ విజయానికి నిదర్శనం అంటూ పోస్ట్‌లో రాసుకొచ్చారు. గురువారం ప్రేక్షకుల ముందుకువచ్చిన 'ఓజీ'ని ఇప్పటికే సినీ ప్రముఖులు వీక్షించి రివ్యూలు ఇచ్చారు. తాజాగా ఈ చిత్రాన్ని చూడడం కోసమే హైదరాబాద్ వచ్చినట్లు- కోలీవుడ్ హీరో ప్రదీప్ రంగనాథన్ తెలిపారు. 'ఈ మాస్ చిత్రాన్ని తెలుగు ఆడియన్స్‌తో కలిసి చూస్తేనే కదా అసలైన ఆనందం' అని తాను సినిమా చూస్తోన్న వీడియోను పంచుకున్నారు.



# చీర కట్టులో బంగారు రాశి

తెలుగు ప్రేక్షకులకు 'ఊహలు గుసగుసలాడే' సినిమాతో హీరోయిన్‌గా పరిచయం అయిన ముద్దుగుమ్మ రాశి ఖన్నా. టాలీవుడ్‌తో పాటు కోలీవుడ్‌లోనూ సినిమాలు చేసిన ఈమె ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తూ బిజీ బిజీగా ఉంది. సినిమాలతో ఎంత బిజీగా ఉన్నప్పటికీ సోషల్ మీడియాలో అందాల ఆరబోత ఫోటోలను షేర్ చేయడం మనం చూస్తూనే ఉన్నాం. ఆకట్టుకునే అందం తో పాటు, మంచి ఫిజిక్ ఈ అమ్మడి సొంతం. అందాల రాశి అంటూ అభిమానులతో పిలిపించుకుంటున్న రాశి ఖన్నా త్వరలో తెలుగు ప్రేక్షకుల ముందుకు తెలుసు కదా, ఉస్తాద్ భగత్ సింగ్ సినిమాలతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్న విషయం తెల్సిందే. ఆ రెండు సినిమాలు విడుదల తర్వాత రాశి ఖన్నా టాలీవుడ్‌లో మరింత బిజీ కావడం ఖాయం అంటూ సినీ విశ్లేషకులతో పాటు, ఇండస్ట్రీ వర్గాల వారు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. హిందీ సినిమా మద్రాస్ కేఫ్‌లో సహాయ పాత్రను చేసిన రాశి ఖన్నా తెలుగులో మనం సినిమాలోనూ చిన్న పాత్రలో మెరిసింది. ఆ సినిమాలు బాక్సాఫీస్ వద్ద మంచి ఫలితాన్ని సొంతం చేసుకున్న కారణంగా వరుసగా ఆఫర్లు వచ్చాయి. తెలుగులో ఈమె మొదటి సినిమాతోనే కమర్షియల్‌గా హిట్‌ను సొంతం చేసుకుంది. దాంతో ఈమెకు మంచి ఆఫర్లు వచ్చాయి. కెరీర్ ఆరంభంలో కాస్త ఎక్కువ బరువు ఉన్న ఈమె ఆ తర్వాత బరువు తగ్గుతూ వచ్చింది. ఆకట్టుకునే అందంతో పాటు, ఫిజిక్ పరంగా స్లిమ్‌గా ఉండటం వల్ల అందరి దృష్టిని ఆకర్షించింది. రాశి ఖన్నా ఒకానొక సమయంలో మోస్ట్ వాంటెడ్ హీరోయిన్‌గా యంగ్ హీరోలతో బ్యాక్ టు బ్యాక్ నటించి మెప్పించింది. సౌత్ తో పాటు బాలీవుడ్‌లోనూ అప్పుడప్పుడు సినిమాలు చేయడం ద్వారా అక్కడ కూడా మంచి గుర్తింపు దక్కించుకున్న రాశి ఖన్నా భవిష్యత్తులో మరిన్ని సినిమాలు చేయడం ఖాయం.

# సంచలన ఫ్రాంచైజీలో నేషనల్ క్రష్!



నేషనల్ క్రష్ రష్మికా మందన్నా బాలీవుడ్ లో ఎంత బిజీగా ఉందో చెప్పాల్సిన పనిలేదు. స్టార్ హీరోలే అమ్మడి కోసం వెయిట్ చేస్తున్నారాంటే? నార్త్ లో అమ్మడి డిమాండ్ ఎలా ఉందో అద్దం పడుతుంది. రష్మిక కూడా ఎక్కడా కంగారు పడకుండా ఆచితూచి వ్యవహరిస్తుంది. ఇవాళ్టి నిర్ణయాలే రేపటి భవిష్యత్ గా భావించి సరైన కథలు అయితేనే కమిట్ అవుతుంది. లేదంటే నిర్మొహమాటంగా నో చెబుతుంది. తాను పారితోషికం కోసం పనిచేసే నటిని కాదని నిర్మాతలకు తెలివిగా సంకేతాలు పంపిస్తుంది. తాను ఏ సినిమా కమిట్ అయినా అందులో తప్పని సరిగా స్టార్లు కూడా యాడ్ అయ్యేలా చూసుకుంటుంది. ప్రస్తుతం %-%తామ్మా%-, -%కాక్ టెయిల్ 2 షూటింగ్ లతో బిజీగా ఉంది. ఈ నేపథ్యంలో తాజాగా సంచలన ఫ్రాంచైజీ %-%దోస్తానా %-% లో హీరోయిన్ గా అమ్మడికి అవకాశం వచ్చినట్లు తెలుస్తోంది. విక్రాంత్ మాస్సే కథానాయకుడిగా కరణ్ జోహార్ ప్రతిష్టాత్మకంగా దోస్తానా 2 ని తెరకెక్కిస్తున్నారు. బాలీవుడ్ లో ఇది ఎంతో ప్రత్యేకమైన ప్రాజెక్ట్ గా హైలైట్ అవుతుంది. తొలుత ఈ సినిమాలో కార్తీక్ ఆర్యన్ ని హీరోగా తీసుకుని అటుపై అతడిని తప్పించి విక్రాంత్ కు అవకాశం ఇచ్చారు. కార్తీక్ ని అనూహ్యంగా కరణ్ తప్పించడం అప్పట్లో పెద్ద సంచలనంగానే మారింది. దీంతో మరోసారి నెపోటిజం అంశం చర్చకొచ్చింది. అలాంటి పరిస్థితుల్లో విక్రాంత్ ఈ ప్రాజెక్ట్ కు హీరోగా ఎంపికయ్యాడు. అయితే అప్పటి నుంచి ఇప్పటి వరకూ ఇందులో హీరోయిన్ కోసం రకరకాల పేర్లు పరిశీలించారు కరణ్ అండ్ కో. కానీ ఎవ్వర్నీ ఇంత వరకూ ఫైనల్ చేయలేదు. తాజాగా రష్మిక మందన్నానను కరణ్ అప్రోచ్ అయి విషయం చెప్పినట్లు..అందుకు రష్మిక కూడా సానుకూలంగా స్పందించినట్లు ఆమె సన్నిహిత వర్గాల నుంచి తెలిసింది. తుది నిర్ణయం చెప్పడానికి మాత్రం కొంత గడువు కావాలని కోరిందిట. అందుకు కరణ్ కూడా ఒకే చెప్పినట్లు సమాచారం.

# నవీన్ పోలిశెట్టి..అనగనగా ఒకరాజు



నవీన్ పొలిశెట్టి, మీనాక్షి చౌదరి ప్రధాన పాత్రల్లో దర్శకుడు మారి తెరకెక్కిస్తున్న చిత్రం 'అనగనగా ఒక రాజు'. ఈ కామెడీ ఎంటర్‌టైనర్ మూవీ సంక్రాంతి కానుకగా 2026 జనవరి 14న విడుదల కానుంది. తాజాగా ఓ స్పెషల్ ప్రోమోను టీ-మ్ షేర్ చేసింది. నటీ-నటు-లిద్దరూ జ్యువెలరీ యాడ్‌లో నటిస్తున్నట్లు-గా రిలీజ్ డేట్‌ను ప్రకటించారు. దీన్ని 'సంక్రాంతి ప్రోమో' పేరుతో టీ-మ్ షేర్ చేసింది. తనదైన కామెడీ -టైమింగ్ తో ప్రేక్షకుల హృదయాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న నవీన్ పొలిశెట్టి, మరో ఫ్యామిలీ చిత్రం 'అనగనగా ఒక రాజు'తో అలరించడానికి సిద్ధమవుతున్నారు. తాజాగా ఈ చిత్రం నుంచి విడుదలైన టీజర్, ఈ సంక్రాంతికి ప్రేక్షకులను నవ్వుల కనుక అందివ్వబోతున్నట్టు అర్థం అవుతోంది. బంగారు ఆభరణాల ప్రకటనపై స్పూఫ్ తో ప్రారంభమైన ఈ టీజర్, ఎంతో వైవిధ్యంగా ఉంది. ఒంటి నిండా ఆభరణాలు ధరించిన మీనాక్షి చౌదరి, తమ సినిమా గురించి కాకుండా ఆభరణాల గురించి మాట్లాడుతుండటంతో ఆమె ఆభరణాలను నవీన్ పొలిశెట్టి ధరించి కనిపించడం భలే సరదాగా ఉంది. సంక్రాంతి కానుకగా 2026 జనవరి 14న విడుదల కానున్న 'అనగనగ ఒక రాజు'పై ఇప్పటికే భారీ అంచనాలు ఉన్నాయి.

Editor, Publisher & Owner by Reddy Shekar,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48 SS Printers, (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, E Mail : teenmaardesk@gmail.com, Cell : 9966847463